జనం గుండె చప్పుడు


# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 23, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

# కార్యకర్తలే బలం... వారి త్యాగాలను మర్చిపోలేం...

- త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ
- హామీలన్ని అమలు చేస్తున్నాం....
- 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రశంసలు
- ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం మంచిని చెప్పండి
- దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు
- గత వైసీపీ ప్రభుత్వం అరాచకం
- శ్రీవారి ప్రసాదంలో జంతు కొవ్వు కలిపింది
- భక్తుల మనోభావాలు దెబ్బతీసింది... దోషులను వదిలిపెట్టం
- గత ప్రభుత్వ తప్పులు సరిదిద్దుతూ... వ్యవస్థలను చక్కబెతున్నాం
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంఛార్జ్ లు, గ్రామస్థాయి పార్టీ నేతలతో
- టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్



**విజయవాడ, మహానాడు:** తెలుగుదేశం పార్టీ(టీడీపీకి)కి కార్యకర్తలే బలం. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు, నేతల త్యాగాలను విస్మరించబోం.. కార్యకర్తలకు ఇచ్చే ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచాం. స్వతహాగా ఎదిగేలా ఎంపవర్ మెంట్ చేస్తాం. పార్టీ స్కిల్ డెవలప్ మెంట్, ఎంపవర్‌మెంట్ విభాగం ద్వారా యువతకు వివిధ కంపెనీలలో ఉద్యోగ, మిగతా.. 3లో



# టీటీడీ జేఈఓ.. ఆ మజానే వేరప్పా!

- ఈఓను మించిన అధికారాలు
- ఢిల్లీలో సీఎం అంబాసిడర్‌గా కీర్తి
- జగన్ జమానాలో సీఎం స్థాయి వైభోగం
- నచ్చిన వారికే సబ్ కమిటీల్లో స్థానం
- సొంత వారికే పర్చేంజింగ్ కమిటీలో చోటు
- నోరు తెరవనివారికే ప్రాధాన్యం
- జగన్ జమానాలో మారిన గౌరవం
- లోకల్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్లకూ కమిటీల్లో స్థానం
- ఓటు హక్కు లేని వారికి స్థానం లేదని టీటీడీ యాక్ట్ స్పష్టీకరణ
- అయినా వారికి సబ్ కమిటీలో చోటు ఇచ్చిన వైనం
- గతంలోనూ జేఈఓలదే పెత్తనం
- సీఎంల కుటుంబసభ్యులతోనే నేరుగా టచ్
- బెంగళూరు, ముంబయిలో ఓ మాజీ జేఈఓ విలాసాలు
- బెంగళూరు ఫాంహౌస్‌లో రెండోఫ్లోర్ ఆయనకే
- ముంబయిలో మోడల్స్‌తో ఖుషీ ఖుషీ

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఆయన హిందువుల కులదైవం వెంకన్న కొలువు దీరిన తిరుమల కొండకు పాలనాధికారి. సహజంగా పాలనాధికారి అంటే అంతా ఈఓ అనుకుంటారు. కానీ అది పేరుకే. నిజానికి పెత్తన మంతా జేఈఓలదే. టీటీడీలో అనేక విభాగాలకు జేఈఓలున్నప్పటికీ, కొండపైన పరిపాలన వ్యవహారాలు చూసే జేఈఓ పదవిలోనే మజా ఉంటుంది. వారి వైభోగమే వేరు.

రాష్ట్రంలో ఒక సీఎం పదవి ఎంత స్థాయి క్రేజ్ ఉంటుందో, టీటీడీ జేఈఓకూ అంతే ఇమేజ్ ఉంటుంది. సహజంగా సీఎం కుటుంబసభ్యులు దయతలిచిన వారినే జేఈఓ పోస్టు వరిస్తుంటుంది. అప్పుడప్పుడు ఈఓ పోస్టు నియామకం కూడా అంతే ఉంటుంది. కానీ తక్కువ సందర్భాల్లోనే అలా జరుగుతుంది. మరి నేరుగా సీఎంల కుటుంబ సభ్యులతోనే టచ్‌లో ఉండే జేఈఓలు.. టీటీడీ ఛైర్మన్లు, బోర్డు సభ్యులు, ఎమ్మెల్యేలు, మంత్రులను ఎందుకు ఖాతరు చేస్తారు? మన అమాయకత్వం కాకపోతే!?

జేఈఓల వైభోగం అంతా ఇంతా కాదు. ఒక్కముక్కలో చెప్పాలంటే వారు సామంతరాజులు. ఆ వైభోగం ఎలాంటిదో ఓసారి చూద్దాం. ఆయనో మాజీ జేఈఓ. చాలా ఏళ్లు కొండను వెలిగించారు. చూడ్డానికి పంచె, నుదుట గోవిందనామంతో అపర వెంకన్న భక్తుడిలా సాక్షాత్కరిస్తారు. కానీ ఇదంతా ఒకవైపే. ఇక మరోవైపు.. అంటే శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రివరకూ సారు స్టైలే వేరు. జీన్స్, టీషర్టు, రేబాన్ కళ్లద్దాలు. బాగా తెలిసిన వారు కూడా గుర్తుపట్టలేనంత పైలాపచ్చీస్ డ్రెస్సింగ్.

సారు బెంగళూరు, ముంబయి, థాయ్‌లాండ్ వెళితే అక్కడ కూడా రాచమర్యాదలేనట. సారుకు గాన 'కోకిల'లంటే చాలా ముచ్చటన్న ప్రచారం ఉంది. గాన 'కోకిల'లు దర్శనానికి వస్తే వారికి ప్రత్యేక దర్శనాలు, ప్రత్యేక మర్యాదలు చేయించే వారన్న ప్రచారం కూడా అప్పట్లో నడిచింది.

సారు బెంగళూరు శివార్లలోని ఓ ఫాంహౌస్, ఎట్రియా లాంటి హొటల్స్‌లో దిగితే.. అచ్చంగా రెండోఫ్లోరంతా సారుకేనట. ఆయన ఉన్నంత వరకూ ఎవరినీ పైకి పంపించరు. కేవలం 'ఆయన సేవలో తరించేందుకు' వచ్చే వారిని తప్ప! ఇక సారు ముంబయి వెళితే, ఎయిర్‌పోర్టులో దిగగానే ఖరీదైన పడవ లాంటి కారులోని ఫిమేల్ 'ఎస్కార్ట్' ఆయనకు స్వాగతం పలుకుతారట.

ఆ రెండురోజుల అక్కడే గానాబజానా. డాన్సులు, డిస్కోలు, మందు, విందు, చిందు ఇంకా .. చాలా కళలు మిగతా.. 2లో



- శ్రీవారి మహాప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారు
- తిరుమల లడ్డూ విషయంలో ప్రజల గుండె మండుతోంది
- ఆగమ సలహాదారుల సూచన మేరకు తిరుమలలో శాంతి హోమం
- ఏ మత ప్రార్థనాలయాల్లో ఆ మతం వారికే మేనేజ్మెంట్ బాధ్యతలు
- అన్యమతస్తులను టీటీడీ బోర్డు ఛైర్మన్లుగా పెట్టారు
- నిబంధనలకు నీళ్లొదిలారు
- మత సామరస్యాన్ని కాపాడటం ముఖ్యమంత్రిగా నా బాధ్యత
- పత్రికా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

# కల్తీ నెయ్యిపై ఐజీ స్థాయి అధికారితో సిట్

**అమరావతి,మహానాడు:** 'గత పాలకుల నిర్వాకంతో, అహంభావంతో తిరుమల పవిత్రను దెబ్బతీశారు. వారు చేసిన అపచారానికి అందరం క్షోభ అనుభవిస్తున్నాం. శ్రీవారి సన్నిధిలో ప్రక్షాళన తీసుకొచ్చి మళ్లీ పూర్వవైభం తీసుకొస్తాం. జరిగిన తప్పులు క్షమించాలని బ్రహ్మోత్సాలకు ముందే పవిత్ర యాగం చేస్తారు. కానీ ఆగమ సలహా మండలి సభ్యులు సూచన మేరకు సోమవారం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు శ్రీవారి ఆలయంలో శాంతిహోమం, పంచగవ్య ప్రోక్షణ చేస్తారు' అని సీఎం చంద్రబాబు తెలిపారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఆదివారం సాయంత్రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'కోట్లాది మంది హిందూ భక్తులంతా పవిత్రంగా భావించే మహా పుణ్యక్షేత్రం తిరుమల. ఏడు కొండలవారిని మిగతా.. 8లో

# అంబేద్కర్ ఒక బుద్దిస్ట్.. ఆయన క్రిస్టియన్ కాదు


- నన్ను బద్నామ్ చేసేందుకు సునీల్‌కుమార్ బ్యాచ్ కుట్ర
- పి వి సునీల్ కుమార్ ఒక యాంటీ సోషల్ ఎలిమెంట్ లాగా తయారయ్యాడు
- సనాతన స్వదేశీ సేన అధ్యక్షుడిగా చూస్తూ ఊరుకునేది లేదు
- మా గుడికి అడ్డంగా ఫ్లెక్సీలను కడితే చూస్తూ ఊరుకోవడానికి మేమేమైనా చేతికి గాజులను తొడుక్కున్నామా?
- హక్కులు మీకేనా... మాకు ఉండవా?
- మా దేవాలయానికి అడ్డంగా ఫ్లెక్సీ కట్టి గుళ్లోకి వెళ్ళనివ్వరా?
- గుళ్లోకి వెళితే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని బెదిరిస్తారా?
- మేము ఎప్పుడైనా చర్చికి, మసీదుకు అడ్డంగా బ్యానర్లు కట్టామా? మేము ఎప్పుడూ అలా కట్టం
- గుడికి అడ్డంగా కట్టిన ఫ్లెక్సీ తొలగించి భద్రంగా పక్కన పెట్టినందుకు ఇన్ని మాటలు మాట్లాడతారా?రాష్ట్రాన్ని ఏకం చేస్తామని బెదిరిస్తారా?
- ఏలూరుపాడులో జరిగిన సంఘటన గురించి అమలాపురంలో ఉన్న వ్యక్తికి ఏమి తెలుసు?
- ఇక్కడ దళితులు లేరా? వారు మాట్లాడరా?
- శూన్యంలో నుంచి ఒక కట్టుకథను సృష్టించిన నన్ను బద్నామ్ చేయాలని పీవీ సునీల్ కుమార్ అండ్ గ్యాంగ్ ప్రయత్నం
- మా గుడి గట్టు పై కూర్చుని అక్కడే సిగరెట్లు తాగుతూ , ఉమ్మి వేస్తూ దేవాలయంలోకి రానివ్వమని బెదిరిస్తే ఊరుకోవాలా?
- అంబేద్కర్ అంటే ఈ మాట్లాడే వారికంటే నాకే ఎక్కువ గౌరవం
- ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణంరాజు



**ఉండి,మహానాడు:** మా దేవాలయంలోకి మమ్మల్నే వెళ్లకుండా అడ్డంకులు సృష్టించి, ఎలా గుడిలోకి వెళ్తారో చూస్తా మని బెదిరిస్తే, బెదిరిపోవాలా? హక్కులు మీకేనా? మాకు ఉండవా? సనాతన స్వదేశీ సేన అధ్యక్షుడిగా చూస్తూ ఊరుకునేది లేదు. అని రఘురామ కృష్ణంరాజు ప్రశ్నించారు. ఏలూరుపాడు లో జరిగిన సంఘటనపై, సోషల్ మీడియాలో పీవీ సునీల్ కుమార్ అండ్ బృందంతో కలిసి చేస్తున్న దుష్ప్ర చారంపై ఆయన మీడియాతో మాట్లాడారు.

మా దేవుడిని ప్రార్థించుకునే హక్కులు మాకు ఉండవా? మీకు మాత్రమే హక్కులు ఉంటాయా ? అని నిలదీశారు. మీరు వ్యక్తులనైనా ప్రార్థించు కోవచ్చు కానీ మేము మా దేవుడి గుడికి వెళ్లి ప్రార్థించుకోవద్దా? అంటూ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.

పురాణ ఇతిహాసాల ప్రకారం మాకు కొన్ని నమ్మకాలు ఉంటాయి. మాది సనాతన ధర్మం. మీది ఆధునిక ధర్మం. అందులో తప్పేమీ లేదు. మీ ధర్మం తప్పని మేము అనడం లేదు. మా ధర్మం తప్పని మీరు కూడా అనకూడదన్నారు. స్క్రీన్లు వేసి మాట్లాడినంత మాత్రాన అబద్ధం నిజమైపోదు. మీ దేవుడిని పూజించుకోవడానికి మీకు ఎంత హక్కు ఉందో... మా దేవుడిని పూజించుకోవడానికి మాకు అంతే హక్కు ఉందన్నారు. మిగతా.. 2లో



03 కరుడుగట్టిన హిందూ ద్రోహి జగన్!



04 లడ్డులో కల్తీ నెయ్యి అని చెప్పేందుకు లడ్డు తిన్న ప్రతి భక్తుడు సాక్ష్యమే



06 ఆదిత్య ఇన్ ఫ్రా అపార్టుమెంట్స్ ఎన్‌వోసీ రద్దు



07 లడ్డులో అపచారం నిజమైతే మేము రక్తం కక్కుకుని చావాలని స్వామిని వేడుతున్నా



07 మంత్రి పార్థసారథి, ప్రశాంతి తప్పు చేశారా లేదా.. చెప్పాలి

# బాలినేని అక్రమాల నుండి పవన్ కూడా కాపాడలేరు

- ఏ పార్టీలో కి వెళ్ళినా, కేసుల్లో నుండి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కొడుకు తప్పించుకోలేరు
- బాలినేని చేసిన అక్రమాలను బయటకు తీస్తాం
- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ ఫైర్




**ఒంగోలు,మహానాడు:** వైసీపీకి రాజీనామా చేసి, త్వరలో జనసేనలో చేరేందుకు సిద్ధమవుతున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై.. ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల వైసీపీ హయాంలో.. బాలినేని చేసిన అక్రమాల నుంచి ఆయనను జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా కాపాడలేరన్న సంచలన వ్యాఖ్య ఒంగోలు రాజకీయాలను వేడి పుట్టిస్తోంది. అవసరమైతే రాజకీయాలు విరమించుకుంటానన్న జనార్దన్ వ్యాఖ్య, టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశమయింది.

ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్ ఏమన్నారంటే.. వైసీపీ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు పోరాటం చేశాం.ఒంగోలులో టీడీపీ మిగతా.. 2లో



5 లో

క్యాబినెట్, అసెంబ్లీలో చర్చించి, 'అపవిత్రు'లపై చర్య!

# ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు

- ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకురాబోతున్నం
- కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా అవకాశాలు
- జమిలి ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి
- నాలుగో సారి గెలవడం కోసమే జమిలి ఎన్నికలు
- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మహానాడు:** పీసీసీ అధ్యక్షుడిగా నా ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం, లోక్ సభ సీట్లు గెలిచాం. మహేష్ కుమార్ గౌడ్‌ను తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మిగతా.. 2లో






# మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషికి అరుదైన గౌరవం!

**హైదరాబాద్, మహానాడు:** మెగాస్టార్ చిరంజీవి స్వయం కృషితో ఉన్నత శిఖరాలను చేరి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. తాజాగా మెగాస్టార్‌కి మరో గౌరవం దక్కింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో చిరంజీవి పేరు నమోదైంది. ఈ విషయాన్ని తెలియ జేస్తూ హైదరాబాద్‌లోని ఓ హొటల్‌లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 23, సెప్టెంబర్ 2024 ||

## సీతారాం ఏచూరి ఒక లౌకిక వాది

● ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ, మహానాడు:
సీతారాం ఏచూరి ఒక లౌకిక వాది... ఒక మానవతావాది.. ఒక మేధావి అని ఏపీ సీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు . సీతారాం ఏచూరి సంతాప సభలో పాల్గొని ఆమె నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ఏమన్నారంటే... పార్లమెంట్‌లో వాస్తవాలను వివరించే వారు. ఏచూరి ఒక ఉత్తమ పార్లమెంటెరియన్. ఏచూరికి కాంగ్రెస్‌కి విడదీయరాని బంధం ఉంది. 2004 లో యూపీఏ ఏర్పాటుకు, ప్రభుత్వం నిలబడటానికి ఎంతో కృషి చేశారు. యూపీఏలో భాగస్వామ్య పక్షాల మధ్య ఎప్పుడైనా వివాదాలు తలెత్తితే ఏచూరి సర్దుబాటు చేసే వారు. ఇప్పుడున్న ఇండియా బ్లాక్ ఏర్పాటు కి ఆద్యుడు ఏచూరి.




ఏచూరి అంటే A protector of the idia of india with a deep understanding of our country. రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడు. ఏచూరి ఈ దేశంలో ఒక లౌకిక వాద పార్టీ అధికారంలో ఉండాలని కోరుకొనే వారు. ఏచూరి బీజేపీ మీద చిరకాలం పోరాటం చేశారు. ఆ పోరాటమే మాకు స్ఫూర్తి. నమ్మిన సిద్ధాంతం కోసం, కడదాక ఏ పార్టీ మారకుండా ఒకే పార్టీలో ఉన్నారు. కమ్యూనిస్టుగా బతికిన గొప్ప నేత. ఏచూరి గొప్ప రచయిత. వైఎస్ఆర్‌కి ఏచూరికి ఎంతో స్నేహబంధం ఉంది. కాంగ్రెస్ పార్టీ తరుపున ఏచూరికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం.

## మెగాస్టార్ చిరంజీవి స్వయంకృషికి అరుదైన గౌరవం!

మొదటి పేజీ తరువాయి..

ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకు సంబంధించిన సర్టిఫికెట్‌ను బాలీవుడ్ స్టార్ హీరో, మిస్టర్ పర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి అందుకున్నారు. డాన్స్‌కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు చిరంజీవి. ఆరు పదుల వయసులో కూడా అదే ఎనర్జీ, గ్రేస్‌తో డ్యాన్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో 156 మూవీల్లో 537 పాటల్లో 24,000 స్టెప్పులు వేసినందుకు మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ బుక్‌లోకి ఎక్కారు. చిరంజీవి పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఎక్కడంతో మెగా అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.




## బాలినేని అక్రమాల నుండి పవన్ కూడా కాపాడలేరు

మొదటి పేజీ తరువాయి..

శ్రేణులపై బాలినేని అక్రమ కేసులు పెట్టించారు. నాపై 32 కేసులు పెట్టారు. మా నాయకుడు చంద్రబాబుని కూడా బాలినేని దూషించారు. అధికారం పోయి 100 రోజులు గడవకముందే బాలినేని పార్టీ మారుతున్నారు. ప్రకాశం జిల్లాలో వైసీపీని బాలినేని సర్వనాశనం చేశాడు. జనసేనలో చేరకముందే బెదిరింపులకు పాల్పడుతున్నాడు. ఏ పార్టీలో కి వెళ్ళినా, కేసుల్లో నుండి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కొడుకు తప్పించుకో లేరు. గత ఐదేళ్లలో బాలినేని చేసిన అక్రమాలను బయటకు తీస్తాం. బాలినేని చేసిన అక్రమాల నుండి పవన్ కళ్యాణ్ కూడా కాపాడలేరు. ఎన్నికల్లో కష్టపడి పని చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులకి అండగా ఉంటాం. పార్టీలు మారే పరిస్థితి వస్తే మేము రాజకీయాలు కూడా మానుకుంటాం.

## హెచ్‌ఐవీకి టీకా వచ్చేసింది..!

వాషింగ్టన్: హెచ్‌ఐవీ నియంత్రణకు అమెరి కాలోని ఎంఐటీ పరిశోధకులు ఓ టీకాను అభివృద్ధి చేశారు. ఈ టీకాను వారం వ్యవధిలో తొలి డోసులో 20 శాతం, రెండో డోసులో 80 శాతం వ్యాక్సిన్ను రోగికి ఇవ్వనున్నట్టు వెల్లడించారు. స్వల్ప వ్యవధిలో ఇచ్చే ఈ రెండు డోసులతో వైరస్ మ్యుటేషన్ జరిగేలోగా టీకా తన పనిని చేస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎలుకలపై చేసిన ప్రయోగాల్లో సాను కూల ఫలితాలు వచ్చినట్టు వెల్లడించారు.




# టీటీడీ జేఈఓ.. ఆ మజానే వేరప్పా!

మొదటి పేజీ తరువాయి..

ప్రదర్శిస్తారట. మళ్లీ ఆదివారం రాత్రికి తిరుపతికి వెళ్లి, సోమవారం తెల్ల పంచె. నుదుట గోవిందనామంతో తయార్. ఈ కళలన్నీ అప్పట్లోనే బాగా ప్రచారం జరిగాయి. కొండపై జేఈఓల వైభోగం ఏ స్థాయిలో ఉంటుందో చెప్పడానికి, ఇదో చిన్న ఉదాహరణ మాత్రమే.

జేఈఓలకు ఢిల్లీలో ఉండే పలుకుబడి..రాష్ట్రంలోని సీఎం, మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలకూ ఉండదు. ఎందుకంటే హస్తినలో సీఎంల కోసం లాబీయింగ్ చేసేది జేఈఓలే కాబట్టి. తిరుమల ప్రసాదాలు ప్రత్యేక కార్టన్లలో తీసుకువెళ్లి.. పీఎంఓ నుంచి కేంద్రమంత్రుల ఆఫీసులు, సీబీఐ, ఈడీ, ఐటీ ఆఫీసుల వరకూ స్వయంగా వీరే వెళ్లి ప్రసాదం ఇస్తుంటారు. ఆ సందర్భంలో కేంద్ర మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులతో బంధం బలపడుతుంది. ఆ బంధమే జగన్‌ను ఢిల్లీ స్థాయిలో ఐదేళ్లు కాపాడింది. ఇక వీరు డిఫెన్సు సర్వీసుకు చెందిన వారయితే చెప్పాల్సిన పనిలేదు.

సుప్రీంకోర్టు–హైకోర్టు న్యాయమూర్తులకు జేఈఓలతో ఉండే సంబంధాలు మరెవరికీ ఉండవు. సహజంగా న్యాయ మూర్తులకు బయట ప్రపంచంతో పెద్దగా సంబంధం ఉండదు. కానీ టీటీడీ జేఈఓలకు మాత్రం.. వారి ఇళ్లలో జరిగే అన్ని శుభకార్యాలకు పిలుపు వెళుతుంటుంది. అంటే జేఈఓలు ఎంత శక్తివంతులో అర్ధమవుతుంది.

జగన్ జమానాలో ఒక జడ్జిగారి ఇంట్లో పెళ్లికి వెళ్లిన సందర్భంలో.. 2 కోట్ల ఖరీదైన డైమండ్ వాచ్‌ను, జగన్ తరఫున ఇవ్వజూపిన జేఈఓల ధైర్యంపై ఆ జడ్జి ఫైరయిన వార్త అప్పట్లో సంచలనం సృష్టించింది. సుప్రీంకోర్టు–హైకోర్టు జడ్జిలు, వారి బంధుమిత్రులు తిరుమలకు వచ్చి– తిరిగి విమానం ఎక్కేంత వరకూ, జేఈఓలు స్వయంగా దగ్గరుండి వారి మంచిచెడ్డలు చూసుకుంటారు.

గతంలో సినిమా కమ్ పొలిటీషియన్ అయిన ఓ రెడ్డిగారు చైర్మన్‌గా ఉన్నప్పుడయితే.. ఢిల్లీలోని ప్రతి ఎంపి క్వార్టర్‌కు వెళ్లి, స్వయంగా ఆయనే ప్రసాదాలు ఇచ్చేవారు. ఆ తర్వాత వచ్చిన ఇంకో గడ్డం రెడ్డిగారయితే, ఏకంగా ఢిల్లీలో ప్రసాదాల దుకాణమే పెట్టేశారు.


అసలు విజయసాయి ఢిల్లీ వెళ్లకముందు, జగనన్న పనులు చక్కబెట్టింది ఆ గడ్డం రెడ్డిగారే. అంటే తిరుమల శ్రీవారి లడ్డును పైరవీకారులు ప్రలోభాలకు అస్త్రంగా మార్చుకున్నారని అర్ధమవుతూనే ఉంది. జగన్ జమానాలో, ఢిల్లీలోని కొందరు ప్రముఖులకు టీటీడీలో స్థానం కల్పించడం ద్వారా ..ఆయన న్యాయ, ప్రభుత్వ రక్షణ పొందారన్న చర్చ బహిరంగంగానే జరిగింది. అందుకు ప్రధాన కారణం జేఈఓ హోదానే.

ఇంకో ఆశ్చర్యం.. నోరెళ్లబెట్టే అంశం ఏమిటంటే.. చంద్రబాబు పక్షపాతి–జగన్‌కు శత్రువుగా పేరున్న అప్పటి సుప్రీంకోర్టు పెద్దాయన, జగన్ సీఎంగా ఉండగా స్టార్‌హోటల్‌లో భేటీ వేయడానికి కీలకపాత్ర పోషించిన వారిలో.. ఇద్దరు జేఈఓలున్నారన్న వార్త అప్పుడే వినిపించింది.

సదరు సుప్రీంకోర్టు పెద్దాయన కుటుంబం, అమరావతిలో అక్రమంగా స్థలాలు కొనుగోలు చేసిందంటూ అదే జగన్ సర్కారు, ఆయనను అప్రతిష్టపాలు చేసింది. కోర్టుదాకా వెళ్లింది. అసలు ఆయనను సుప్రీం బాసుగా నియమించవద్దని అప్పటి పెద్దాయనకు, బారెడు పొడుగు లేఖలతో ఫిర్యాదు చేసింది. అలాంటి పెద్దాయననే మచ్చిక చేసుకుని, పాత పగ మర్చిపోయి, కొత్త బంధానికి బాటలు వేసేలా చేసిన జేఈఓల శక్తి గురించి ఎంత చెప్పినా తక్కువే.

తర్వాత సదరు సుప్రీం పెద్దమనిషి తిరుమలకు ఎప్పుడు వెళ్లినా, జేఈఓ రెడ్‌కార్పెట్ వేసేవారు. దాని తర్వాత జరిగిన చంద్రబాబు అరెస్టు పరిణామంలో.. బాబు మనిషిగా ముద్రపడ్డ సదరు సుప్రీం మాజీ పెద్దమనిషి ఎక్కడా కనిపించకపోవటడం, టీడీపీ సోషల్‌మీడియా సోల్జర్స్ కోపానికి కారణమయింది. బాబు జైల్లో ఉన్న సమయంలో సదరు సుప్రీం పెద్దమనిషి , బాబును బయటకు తెచ్చేందుకు న్యాయపరంగా ఎలాంటి సాయం చేయలేదని.. తన పలుకుబడి వినియోగించలేదన్నది టీడీపీ సోషల్‌మీడియా సైనికుల కోపానికి అసలు కారణం.

పైగా కేవలం సదరు సుప్రీం పెద్దాయన అధికారంలో ఉన్నప్పుడు.. అన్యాయానికి గురైన ఓ న్యాయాధికారి, ఆ ఆగ్రహాన్ని బాబుకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారన్న చర్చ అప్పట్లో జరిగిన



విషయం తెలిసిందే. విచిత్రంగా.. ఇప్పుడు సుప్రీం పెద్దమనిషి పేరు టీటీడీ చైర్మన్ పదవికి వినిపిస్తోంది. అన్నట్లు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చాలా మంచివాడని ఇదే పెద్దాయన కితాబివ్వడం విశేషం.

ఇక టీటీడీ బోర్డు మీటింగులు, ఫైనాన్స్ కమిటీ, పర్చేజింగ్ కమిటీల్లాంటి సబ్ కమిటీలపై టీటీడీ యాక్టు ఏం చెబుతోంది? జగన్ జమానాలో దానికి విరుద్ధంగా ఏం చేశారని తెలుసుకుంటే నోరెళ్లబెట్టాల్సిందే. టీటీడీ సభ్యుల సంఖ్యపై మొదటి నుంచీ వివాదమే కాబట్టి.. దాని సంగతి పక్కనబెడదాం.

అసలు బోర్డు మీటింగులకు కేవలం ప్రభుత్వం నియమించిన బోర్డు సభ్యులు, దేవాదయ శాఖ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరి, ఈఓ మాత్రమే అర్హులు. పర్చేంజింగ్, ఫైనాన్స్ వంటి కమిటీలకు వారిని మాత్రమే నియమించాన్నది టీటీడీ యాక్టు చెబుతోంది. చివరకు జేఈఓ కూడా హాజరయ్యే అధికారం లేదు. ఆయన తన సబ్జెక్టు వచ్చినప్పుడు మాత్రమే హాజరయి బయటకు రావలసిందే. అందుకే బోర్డు మీటింగును చిన్న భవనంలో నిర్వహించేవారు.

కానీ జగన్ జమానాలో పద్ధతి రివర్సయింది. ప్రత్యేక ఆహ్వానితులు, వివిధ రాష్ట్రాల్లోని లోకల్ బాడీ చైర్మన్లు కూడా బోర్డు సమావేశాలకు హాజరవుతున్న పరిస్థితి. టీటీడీ యాక్టు ప్రకారం, వీరికి బోర్డులో ఓటు హక్కు ఉండదు. దర్శనాల విషయాల్లోనే ప్రొటోకాల్ ఉంటుంది. కానీ విచిత్రంగా జగన్ జమానాలో.. వీరిని బోర్డు మీటింగులకు ఆహ్వానించడమే కాకుండా, పర్చేజింగ్ కమిటీలో కూడా స్థానం కల్పించి యాక్టును బుట్టదాఖలు చేశారు.

హైదరాబాద్, ఢిల్లీ, కశ్మీర్ వంటి రాష్ట్రాల్లో నిర్మించిన టీటీడీ ఆలయాలకు అక్కడి స్థానికులను మాత్రమే చైర్మన్లుగా నియమించాలి.

కానీ కొండపై వెలసిన 'రెడ్డిదొరలు', నెల్లూరు నాయ కులను కూడా ఉత్తరాది రాష్ట్రాల లోకల్‌బోర్డులకు చైర్మన్లుగా నియమించారు. సహజంగా ఈ నియామకాలు జేఈఓనే చూస్తుంటారు.



## ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు

మొదటి పేజీ తరువాయి..

నియమించినందుకు.. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతు సీఎల్పీ ఏకగ్రీవ తీర్మానం చేస్తోంది.

పార్టీ నాయకత్వం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళ్లాలి. ప్రజల్లో ఉన్న వారికే జిల్లా అధ్యక్ష పదవులు ఇవ్వాలని పీసీసీకి సూచిస్తున్నా.పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన 36 మందికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసినందుకే వారికి పదవులు ఇచ్చాం. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఖచ్చితంగా అవకాశాలు వస్తాయి. నరేంద్ర మోదీని ఓడించాల్సిన చారిత్రాత్మక అవసరం ఉన్న సమయంలో, పీసీసీ చీఫ్‌గా మహేష్ గౌడ్ బాధ్యత చేపట్టారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్ గాంధీ బలమైన ఆలోచన.రాహుల్ ఆలోచన మేరకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించాం.బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే కచ్చితంగా జనాభాను లెక్కించాల్సిందే.

ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశాం.సుప్రీం కోర్టు తీర్పు ను పూర్తిగా అధ్యయనం చేసి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుంది. దేశంపై నాలుగోసారి పట్టు సాధించడానికి మోడీ ప్రయత్నాలు చేస్తున్నాడు. నాలుగోసారి గెలవడం కోసమే ప్రధాని మోదీ జమిలి ఎన్నికలు తీసుకువస్తున్నారు. జమిలి ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి.



తొమ్మిది నెలల్లో ఒక్క రోజు కూడా నేను సెలవు తీసుకోలేదు. ప్రభుత్వం చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 27 రోజుల్లో 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేయలేదు. రైతు రుణ విముక్తి కావడమే ప్రభుత్వ లక్ష్యం. ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకురాబోతున్నం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇస్తాం.

రాష్ట్రంలో ఎక్కడున్నా రేషన్ తీసుకునే అవకాశం కల్పిస్తాం. అధికారం కోల్పోయిన అసహనంలో ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోంది. ఇంచార్జ్ మంత్రులు వారానికి రెండు సార్లు జిల్లాల్లో పర్యటించాలి. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా అవకాశాలు వస్తాయి.

# అంబేద్కర్ ఒక బుద్ధిస్ట్.. ఆయన క్రిస్టియన్ కాదు

మొదటి పేజీ తరువాయి..

మీ చర్చిల జోలికి మేము రాము. మా ఆలయాల జోలికి మీరు రావద్దని రఘురామకృష్ణం రాజు తేల్చి చెప్పారు. ఏలూరుపాడు లో జరిగిన సంఘటనపై, కొందరు కావాలనే పచ్చి అబద్దాలు చెబుతున్నారన్నారు. నిన్ననే జరిగిన సంఘటనపై వివరణ ఇచ్చాను. అయినా ఉద్దేశపూర్వకంగా కొంతమంది తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారు. దానిపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత నాకు ఉంది.

ఆవేశం ఎక్కువ అయినప్పుడు నిజానిజాలు తెలుసుకోకుండానే, అవకాశం దొరికిందని కొంతమంది, దీన్ని అడ్వాంటేజ్ గా తీసుకునే అవకాశం ఉందన్నారు. శూన్యంలో నుంచి ఒక కట్టు కథను సృష్టించి, పీవీ సునీల్ కుమార్ అండ్ గ్యాంగ్ తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారు. అంబేద్కర్ ఇండియా మిషన్ ( ఏఐఎం) ముసుగులో పి వి సునీల్ కుమార్ ఒక యాంటీ సోషల్ ఎలిమెంట్ లాగా తయారయ్యాడు.

సునీల్ కుమార్ అతడి బృందం, మధ్యాహ్నం 3 గంటలకు చిన్న హడావుడి కార్యక్రమం చేయాలని చూస్తున్నట్లుగా తెలిసిందన్నారు. ఒక అబద్ధాన్ని నిజం చేయాలని ప్రయత్నం చేసుకుంటే చేసుకోండి. నేనేమి చేస్తున్నానో, చేశానో నా నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని రఘు రామ కృష్ణంరాజు తెలిపారు. ఈ సంఘటనపై అమలాపురానికి చెందిన వ్యక్తుల స్టేట్మెంట్‌ను సాక్షి దినపత్రిక ప్రచురించడం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ఏలూరుపాడు లో ఏమి జరిగిందో అమలాపురం లో ఉన్న వ్యక్తులకు ఏమి తెలుసునని ప్రశ్నించారు. గుడికి అడ్డంగా ఫ్లెక్సీ కట్టి, హిందూ ముసుగు లో ఉన్న ఇద్దరు క్రిస్టియన్ వ్యక్తులు లోపలికి వెళ్లకుండా దారి మూసి వేశారన్నారు. గుడికి అడ్డంగా ఉన్న తాళ్ళను విప్పేసి, ఫ్లెక్సీ ని భద్రంగా పక్కన పెడితే... ఫ్లెక్సీ ని చింపేసినట్లుగా గొడవ చేస్తున్నారని రఘురామకృష్ణంరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఫ్లెక్సీ కోసం గుడి కి అడ్డంగా పెట్టిన కర్రను తొలగించి, ఫ్లెక్సీ తాళ్ళను విప్పడం జరిగిందన్నారు. భద్రంగా పక్కన పెట్టిన ఫ్లెక్సీ ని ఇదే వ్యక్తులు అంబేద్కర్ విగ్రహం కింద మళ్ళీ కట్టుకున్నారన్నారు. అసలు ఆ ఫ్లెక్సీ ఏమిటో...ఆ ఫ్లెక్సీలో ఏమి రాశారో తెలుసునా? అంటూ అసత్యాలను ప్రచారం చేస్తున్న వారిని ప్రశ్నించారు.

వర్గీకరణకు అనుకూలంగా, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారన్నారు. ఈ దేశంలో నివసించే వారికి ఎవరికైనా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు శిరోధార్యమని, అటువంటి తీర్పు చెల్లదని రోడ్డుపై ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఫ్లెక్సీలు కట్టిన వ్యక్తులే.. నాగేంద్ర స్వామి గుడి పిట్ట గోడపై కూర్చొని సిగరెట్లు తాగుతూ, అక్కడ ఉమ్మి వేశారన్నారు.

ఫ్లెక్సీ అడ్డంగా కట్టడం వల్ల మొన్న నేను ఏలూరుపాడుకు వెళ్ళినప్పుడు నాగేంద్ర స్వామి విగ్రహం కనపడలేదన్నారు. గుడికి వెళ్లడానికి అంతరాయాన్ని కలిగించడమే కాకుండా, ఎవడు వస్తాడో...ఎలా వస్తాడో చూసుకుంటామని బెదిరింపులకు దిగారన్నారు. గుడిలోకి ఎవరైనా వస్తే వారిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద ఫిర్యాదు చేస్తామని బెదిరింపులకు దిగారన్నారు.

ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసుల నమోదుపై సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తుల్ని కులం ప్రాతిపదికన దూషించినట్లు ఆధారాలు ఉంటేనే, ఎదుటి వారిపై కేసులను నమోదు చేయాలని పేర్కొనడం జరిగిందన్నారు. ఏలూరుపాడు గుడిలో వ్యక్తుల గురించి కులం , మతం గురించి తాను మాట్లాడలేదన్నారు.

హిందూ దేవాలయంలోకి వెళ్లకుండా, అడ్డంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం కరెక్ట్ కాదన్న రఘురామకృష్ణం రాజు.. చర్చి, నేను చంద్రబాబు నాయుడు బ్యానర్‌ను ఏర్పాటు చేస్తే , మసీదు ముందు

పవన్ కళ్యాణ్ బ్యానర్‌ను మరొకరు ఏర్పాటు చేస్తే.. టీవీల్లో కూర్చుని డిబేట్లు చేస్తున్న వారు ఊరుకుంటారా చెప్పండి అంటూ రఘు రామ కృష్ణంరాజు ప్రశ్నించారు. మా గుడికి అడ్డంగా ఫ్లెక్సీలను కడితే చూస్తూ ఊరుకోవడానికి మేమేమైనా చేతికి గాజులను తొడుక్కున్నామా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సుప్రీం కోర్టు తీర్పుపై అభ్యంతరం ఉంటే కోర్టుకు వెళ్ళండి. రోడ్డుపై పంచాయతీ ఏమిటి?

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే కోర్టుకు వెళ్లాలని, రోడ్డుపై ఫ్లెక్సీలను కట్టి పంచాయితీలు చేయడం ఏమిటని రఘురామకృష్ణంరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో నివసించే, ఏ వ్యక్తి అయినా సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాల్సిందేనన్నారు.

దేవాలయంలోకి వెళ్లకుండా అడ్డంగా ఫ్లెక్సీ కడితే చూస్తూ ఖాళీగా కూర్చోవాలా, ఎస్సీ ఎస్టీ కేసులు పెడతామంటే గుళ్లోకి వెళ్లకుండా ఊరుకోవాలా అని రఘురామకృష్ణం రాజు ప్రశ్నించారు. అక్కడ కూర్చొని సిగరెట్లు కాల్చి ఉమ్మి వేయడం గురించి కదా నేను మాట్లాడింది? అంటూ నిలదీశారు.

### అంబేద్కర్‌ను అవమానించానని మాట్లాడేవారు అక్కడ నేను ఏమి చేశానో చూశారా ?

అంబేద్కర్‌ను అవమానించానని మాట్లాడుతున్న వాళ్ళు, అక్కడ నేను ఏమి చేశానో చూశారా? అంటూ రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు. గుడికి అడ్డంగా కట్టిన ఫ్లెక్సీ తొలగించి భద్రం చేశామని చెప్పారు. అదే ఫ్లెక్సీని తీసి వారు తిరిగి అంబేద్కర్ విగ్రహం కింద కట్టుకున్నారని ఆధారాలతో సహా మీడియా సమావేశంలో ప్రదర్శించారు.

ఫ్లెక్సీ ని తొలగించి భద్రంగా పక్కన పెడితే, ఫ్లెక్సీ ని చింపేశానని అసత్య ప్రచారాన్ని చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను ఏమైనా కుసంస్కారినా అంటూ ప్రశ్నించిన ఆయన.. ఇప్పుడు నన్ను వ్యతిరేకిస్తున్న క్రిస్టియన్ల కంటే, అంబేద్కర్ ను నేను ఎక్కువగా గౌరవిస్తానని తెలిపారు. అంబేద్కర్ ఒక బుద్దిస్ట్.. ఆయన ఎప్పుడూ క్రిస్టియన్ కాదన్నారు.

అంబేద్కర్‌కు పాలాభిషేకం చేయడంపై రఘురామకృష్ణంరాజు స్పందిస్తూ ఆయన పాలాభిషేకానికి అన్ని విధాలుగా అర్హుడని, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని పోరాడిన వ్యక్తే కాకుండా, రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లను కల్పించిన మహానుభావుడని పేర్కొన్నారు.

అంబేద్కర్‌కు రోజు పాలాభిషేకం చేయమని, అవసరమైతే పాలు తానే ఇస్తానని చెప్పారు. అంతేకానీ హిందువుల దేవాలయాలకు అడ్డంగా ఫ్లెక్సీలను కడుతామనడం కరెక్ట్ కాదన్నారు. మా గుడిలోకి మేము వెళ్తామంటే, ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం కింద కేసులు నమోదు చేస్తామని బెదిరించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజలందరూ చూస్తుండగానే, వీడియో తీస్తుండగానే గుడికి అడ్డంగా ఏర్పాటు చేసిన కర్రను, ఫ్లెక్సీ ని తొలగించడం జరిగిందన్నారు.

మా గుడికి అడ్డంగా ఉన్న కర్రను, ఫ్లెక్సీని తొలగిస్తే ఇన్నేసి మాటలు అంటూ, ఊరేగింపులు చేస్తారా ? అని రఘురామకృష్ణం రాజు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అంబేద్కర్ జోలికి వస్తే రాష్ట్రాన్ని ఏకం చేస్తామని కొంత మంది పేర్కొనడం హాస్యాస్పదంగా అనిపించిందన్నారు. అంటే మీరు అబద్ధాలు చెబుతూపోతే, మేము నిజాలను చెప్పలేమని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు.

నిజానిజాలను తెలుసుకోకుండా నోటికొచ్చినట్లు మాట్లాడడం కరెక్టేనా అని నిలదీసిన ఆయన.. అసలు ఇది న్యాయమేనా అని ప్రశ్నించారు. ఈ గొడవలను ప్రోత్సహించిన వారు జగన్ పార్టీలో చురుకుగా ఉంటూ, క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్న వారు.. హిందువులపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద, కేసు నమోదుకు ఫిర్యాదు చేస్తున్నారన్నారు.

స్థానిక ఏలూరుపాడు సి ఎస్ ఐ చర్చిలో కొనసాగుతూ, తాము హిందువులమని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. వారు క్రిస్టియన్లు అనడానికి తగిన ఆధారాలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, పూర్వీకుల సమాధులపై రాసిన పేర్లు, సిలువ ఆకారంతో రూపొందించిన సమాధుల ఫోటోగ్రాఫ్ తో సహా అన్ని ఆధారాలను కలెక్టర్, స్థానిక ఎమ్మార్వో కు అందజేసి, వారి కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని కోరడం జరిగిందన్నారు.

### ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం దుర్వినియోగంలో ఏపీ టాప్

ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం దుర్వినియోగంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నదని రఘురామకృష్ణం రాజు తెలిపారు. 90 శాతం మంది వేరొక మతాన్ని ఆచరిస్తూ, తప్పుడు ఫిర్యాదులను చేస్తూ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. మతం మారిన వారికి రాజ్యాంగం ప్రకారం బీసీ– సీ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు.

ఈ చట్టాన్ని మార్చమని ఎంతోమంది న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పిందన్నారు. క్రిస్టియన్, ఇస్లాం మతాలు కులాలకతీతంగా ఏర్పడ్డాయని పేర్కొన్న ఆయన, 2000 సంవత్సరాల క్రితం క్రిస్టియన్ మతం, 1400 సంవత్సరాల క్రితం ఇస్లాం మతం ఏర్పడ్డాయని తెలిపారు.

ఏ మతాన్ని ఆచరించాలన్నది ఎవరికి వారి వ్యక్తిగత అభిప్రాయం అని, కుల రహిత మతంలోకి వెళ్లినప్పుడు... ఆ మతంలో కులాలు పెట్టాలనడం భావ్యం కాదన్నారు. అది ఆయా మతాలను అవమానించడమే అవుతుందని పేర్కొన్నారు. నా తల్లిదండ్రులు క్రిస్టియన్లు అయినప్పటికీ.. నేను హిందువునని పేర్కొంటున్నవారికి గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, క్రిస్టియన్ తల్లిదండ్రులకు జన్మించిన వారు జన్మతః క్రిస్టియన్ అవుతారని స్పష్టం చేయడం జరిగింద న్నారు.

క్రిస్టియన్లు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు పెడతామంటే, గుడ్లప్పగించి పెట్టించుకోవాలా? అని రఘురామకృష్ణం రాజు ప్రశ్నించారు. ఇప్పటికే ఈ అంశంపై ఫిర్యాదు చేసినట్లు, వారి సర్టిఫికెట్లను రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు. అందరం కలిసి ఉందామని పేర్కొన్న ఆయన.. మీరు మా దేవాలయాలలోకి వెళ్లడానికి అడ్డంకులు సృష్టించవద్దన్నారు.

వైకాపా సహకారంతోనే ఇవన్నీ చేస్తున్నారన్న సమాచారం తనకు ఉందని, పనికిమాలిన సాక్షి దినపత్రికలో ఎవడో అమలాపురంలో స్టేట్మెంట్ ఇస్తే ప్రచురిస్తారన్నారు. అమలాపురం, కాకినాడలో మాట్లాడడం ఎందుకన్న ఆయన, తమ నియోజకవర్గంలో దళితులు లేరా అంటూ నిలదీశారు. గుడికి అడ్డంగా రావద్దంటే డిబేట్లు పెట్టి రాష్ట్రాన్ని ఏకం చేస్తామంటే బెదిరిపోతామా అంటూ నిలదీశారు.

నాలుగు సంవత్సరాల క్రితమే ఈ పోరాటం మొదలు పెట్టానని, ఇదే అంశంపై పార్లమెంట్లో కూడా మాట్లాడాలని గుర్తు చేశారు. మతమార్పిడులను జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహిస్తున్న విషయాన్ని స్టింగ్ అనే ఇంగ్లీష్ ఛానల్ లో ఓపెన్ గా బయటపెట్టానని, ఆ ఇంటర్వ్యూకు మిలియన్ వ్యూస్ పైగా వచ్చాయని పేర్కొన్నారు. ఎవరైనా రాజ్యాంగాన్ని గౌరవించాలని అప్పుడు చెప్పాను. ఇప్పుడు చెబుతున్నానని పేర్కొన్నారు.

అంబేద్కర్ పై గౌరవంతో వారు పిలవకపోయినా, వందల విగ్రహాలకు వెళ్లి దండలు వేసి నివాళులు అర్పించానని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అది చేస్తాం... ఇది చేస్తామని చెప్పి 50 నుంచి 60 లక్షలు అడిగిన బ్యాచ్ ఉన్నారని, అవసరమైతే వారి పేర్లు బయట పెట్టడానికి కూడా వెనుకాడనని చెప్పారు.

నేను అంత ఖర్చు పెట్టుకోలేనని చెప్పి వారిని పంపించడం జరిగిందన్నారు. నిజమైన హిందువులు రిజర్వేషన్ల కోసం హిందూ మతం నుంచి, క్రైస్తవ మతంలోకి మారిన వారి వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు.

గుడిలో కూర్చొని సిగరెట్లు కాల్చి, అక్కడే ఉమ్మి వేసిన వారికి మద్దతుగా డిబేట్లు పెట్టే వారికి ఒకటే చెబుతున్నా.. గుడిలోకి వెళ్లకుండా అడ్డంకులను సృష్టిస్తే సనాతన స్వదేశీ సేన అధ్యక్షుడిగా చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

చర్చీలు, మసీదుల ముందు తాము ఎప్పుడు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ బ్యానర్లు కట్టమని, అలాగే దేవాలయాల ముందు మీరు ఫ్లెక్సీలు కట్టి, ఈ అరువు దెబ్బలాటకు దిగవద్దన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ |సోమవారం 23, సెప్టెంబర్ 2024||


## శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు..

● భారీ విజయం దిశగా వామపక్ష నేత దిసనాయకే..

కొలంబో: శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో వామపక్ష జనతా విముక్తి పెరమున చీఫ్ అనుర కుమార దిసనాయకే భారీ విజయానికి చేరువలో ఉన్నారు. ఇప్పటివరకు లెక్కించిన 10 లక్షల ఓట్లలో 53 శాతంతో స్పష్టమైన మెజార్టీ దిశగా దూసుకెళ్తున్నారు. ప్రతిపక్ష నేత సజిత్ ప్రేమదాస 22 శాతంతో రెండో స్థానంలో ఉండగా, ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే 16 శాతం ఓట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ఈ మేరకు లంక ఎన్నికల కమిషన్ డేటాలో ఉన్నది.

దిసనాయకే ముందున్నట్టు ముందస్తు సర్వేలన్నీ తేల్చాయి. సర్వే ఫలితాలను నిజంచేస్తూ ఆయన భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తున్నారు.



మొత్తం అర్హులైన 17 మిలియన్ల మంది ఓటర్లలో 75 శాతం మంది శనివారం జరిగిన ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ పూర్తికాగానే పోస్టల్ ఓట్లను లెక్కించడం ప్రారంభించారు. ఎవరికైతే 50 శాతం కంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికవుతారు. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోతే.. రెండో ప్రాధాన్య ఓట్లను లెక్కిస్తారు. ఇప్పటివరకు మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతోనే ఫలితాలు వెలువడ్డాయి.



## అపరిచితులకు వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు

గుంటూరు, మహానాడు: జిల్లాలో పోలీస్ సేవలను ప్రజలకు చేరువ చేసే క్రమంలో వారధి అనే నూతన కార్యక్రమానికి ఎస్పీ సతీష్ కుమార్ శ్రీకారం చుట్టారు. ఎస్పీ ఆదేశాల మేరకు తెనాలి ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ది ఫుడ్ గ్రైన్స్ అండ్ కిరాణా మర్చంటెన్స్ తెనాలి కల్యాణ మండపంలో వారధి కార్యక్రమం జరిగింది. తెనాలివన్ టౌన్ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ.... ప్రజలు, పోలీస్ వ్యవస్థ మధ్య స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పుతూ సురక్షితమైన సమాజాన్ని నిర్మించటమే వారధి ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

మహిళలు, విద్యార్థులు సామాజిక మాధ్యమాల్లో తమ ఫొటోస్‌ని పెట్టరాదని అపరిచితులకు తమ వ్యక్తిగత వివరాలను ఇవ్వరాదని హెచ్చరించారు.

ప్రజలు అందరూ కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, గ్రామంలోని ప్రతి ఇంటిని కూడా సీసీ కెమెరా నిఘాలో ఉంచుకోవాలని, తల్లి దండ్రులు తమ పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు దూరంగా ఉండేలా చూసుకోవాలని, రోడ్డు యాక్సిడెంట్లు గురించి అవగాహన కల్పిస్తూ వారధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ శ్రీ నిశార్ బాషా, ఐటీ కోర్ సిబ్బంది, కల్యాణ మండపం పెద్దలు, ప్రజలు, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




చిల్లకల్లు పంచాయతీ కార్యాలయంలో జరిగిన మూడో రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రసంగించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం రఘురామ్




ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి దిశలో ఎన్నో అడుగులు వేసిందని, వంద రోజుల పాలనలో ప్రజలు నిర్భయంగా ఉన్నారని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు.




ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభలో మల్లెల గ్రామ ప్రజలకు వివరించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి), శాసనమండలి సభ్యులు బిటి నాయుడు

# కార్యకర్తలే బలం... వారి త్యాగాలను మర్చిపోలేం..

మొదటి పేజీ తరువాయి..

ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు, గ్రామస్థాయి పార్టీ నేతలతో చంద్రబాబు నాయుడు ఆదివారం టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... ఎన్‌ఆర్‌ఐ టీడీపీ విభాగం ద్వారా విద్యార్థులకు శిక్షణను ఇచ్చి విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నాం.

నామినేటెడ్ పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం. పార్టీ కోసం కష్టపడిన వారికి నామినేటెడ్ పదవుల నియామకాల్లో సముచిత ప్రాధాన్యత ఇస్తాం. కూటమిలోని మూడు పార్టీల్లో కష్టపడ్డ నేతలకు ప్రాధాన్యం ఉంటుంది. చరిత్రలో కనీవినీ ఎరుగని విజయాన్ని ప్రజలు మనకు ఇచ్చారు. గడిచిన ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి వ్యవస్థలను సర్వనాశనం చేసింది. నాటి వారి పాపాలే నేడు ప్రజలకు శాపాలుగా మారాయి. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల జరిగిన నష్టాన్ని ప్రజా క్షేత్రంలో వివరించాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో మనం చేసిన పనులు ప్రజలకు తెలపాలి. గత పాలకులు పాపాలను ప్రజలకు తెలియజేయాలి.

సంక్షేమం,అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళు_న్నాం. ఇది మంచి ప్రభుత్వమని అన్ని వర్గాలు సంతోషంగా చెబుతున్నాయి. 2029 నాటికి టీడీపీని తిరుగులేని శక్తిగా మారుస్తా. ప్రజల సెంటిమెంట్ తోనూ ఆడుకునే స్థాయికి గత పాలకులు దిగజారారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించారు. దోషులను వదలబోం. నేరం చేయడం, తప్పించుకోడానికి ఎదురుదాడి చేయడం అలవాటుగా మారింది. ఇలానే వదిలేస్తే అబద్ధాలను పదేపదే చెప్పి ప్రజలను మోసం చేస్తారు.

అధికారం చేపట్టగానే తిరుమల నుండే ప్రక్షాళన మొదలు పెట్టాం. తిరుమలలో గోవింద నామస్మరణ తప్ప ఏ ఇతర నినాదాలు వినిపించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం.

గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతను తీవ్ర నిరాశలో కూరుకుపోయేలా చేశారు. ఎన్నికల హామీలో ఇచ్చిన మేరకు తొలిసంతకం మెగా డీఎస్సీ ఫైల్ పై పెట్టాం. రాబోయే రోజుల్లో భారీ ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. గత ప్రభుత్వంలో తమ ఆస్తులను ఎప్పుడు ఎవరు కబ్జా చేస్తారోనని ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేసి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తున్నాం. పింఛను ఏప్రిల్, మే, జూన్ నెలలవి కూడా పింఛన్ పెంచి జూలై నెలలో రూ.7 వేలు అందించాం. ప్రతి నెలా ఒకటవ తేదీనే రూ.4 వేలు అందిస్తున్నాం. 100 రోజుల్లో 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. మిగిలినవి త్వరలోనే ప్రారంభిస్తా. ప్రతి నియోజకవర్గానికి ఒక అన్న క్యాంటీన్ పెట్టబోతున్నాం.

ప్రజల ఇసుక కష్టాలు తీర్చడం కోసం ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తెచ్చాం. లోడింగ్, సీనరేజ్, రవాణా ఖర్చులు పెట్టుకుంటే చాలు...ఇసుక కొనుగోలుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు. మద్యం విధానాన్ని ప్రక్షాళన చేశాం. ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని కల్తీ మద్యాన్ని అరికట్టాం. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తాం. 2029 నాటికి నిరుపేదలందరికీ ఇళ్ళు నిర్మించి ఇచ్చే లక్ష్యంతో ఏడాదిలో 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం టార్గెట్ గా ముందు కెళ్తాం. విజయవాడ వరద బీభత్సానికి అతలాకుతల మైంది... బాధితులకు అండగా నిలబడ్డాం. వరదల్లో మునిగిన ఇంటికి రూ.25 వేలు, హెక్టారు వరికి రూ.25 వేలు ఆర్థిక సాయం ప్రకటించాం.

మోటార్ వెహికిల్స్ పాడయితే రూ.3 వేలు ఇవ్వడంతో పాటు, ఇంట్లోకి నీరొచ్చిన వారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకుని దాతలు ముందుకొచ్చి విరాళాలు అందిస్తున్నారు.

ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని త్వరితగతిన పూర్తిచేస్తాం. జగన్ ప్రభుత్వ హయాంలో పోలవరం అనాథలా మిగిలిపోయింది. ఐదేళ్ళపాటు ప్రాజెక్టు పనులు పూర్తిగా పడకేయడమే కాకుండా డయాఫ్రమ్ వాల్, కాఫర్ డ్యాంలు దెబ్బతిన్నాయి. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,127 కోట్లను కేంద్రం మంజూరు చేయడమే కాకుండా...2027 మార్చిలోగా ఫేజ్ 1 ను పూర్తి చేసేందుకు షెడ్యూల్ ప్రకటించింది.

వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా అమరావతిని చంపేసింది. కుల, మత, ప్రాంతాల మధ్య విద్వేషాలు రగిల్చింది. ఐదేళ్ల పాటు రాజధాని లేని రాష్ట్రం చేశారు.

కేంద్ర బడ్జెట్ లో అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. త్వరలోనే రాజధాని పనులు మొదలుపెడతాం. అమరావతికి ప్రసిద్ధ విద్యా సంస్థలు వస్తున్నాయి. రాష్ట్రమంతటా సోలార్ వెలుగులు నింపేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం. భవిష్యత్ లో థర్మల్ విద్యుత్తు వినియోగాన్ని తగ్గించి సౌర విద్యుత్ వాడకాన్ని పెంచాలి. ఎనర్జీ రంగంలో గ్రీనర్ ఫ్యూచర్ వైపు అడుగులు పడుతున్నాయి. వ్యవసాయరంగంలోనూ టెక్నాలజీని వాడుతున్నారు. రాష్ట్రంలో మూడు ఇంటస్ట్రియల్ పార్కులను కేంద్రం మంజూరు చేశారు. విశాఖ రైల్వే జోన్ క్లియర్ అయింది. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు ఇచ్చి సహకరిస్తున్నారు.

రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్రలో వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీతో పాటు, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్లోని నోడ్లకు ప్రత్యేక సాయం, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కేంద్రం హామీ ఇచ్చింది. జలవనరులు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, మౌలిక వసతులకు రూ. 2 వేల 500 కోట్లు రాష్ట్రానికి వచ్చాయి. ప్రజలంతా ఇది మంచి ప్రభుత్వం అని భావిస్తున్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఖజానాలో డబ్బులు లేకపోయినప్పటికీ ప్రభుత్వ యంత్రాంగాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటున్నాం. గత అసమర్థ పాలనతో ప్రభుత్వంలోని పలు విభాగాలు గాడితప్పాయి. వాటిని సరిదిద్దుతున్నాం. పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ ముందుకు పోతున్నాం.

మనది ప్రజా ప్రభుత్వం...ఆర్భాటాలు లేవు. 100 రోజుల్లో ఏం చేశామో ప్రజలకు చెప్పండి. నేతలు ఇంటింటికీ వెళ్ళాలి. గ్రామ, వార్డు సచివాలయాతో పార్టీ ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకోవాలి. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్స్ ఇస్తాం. మనం చేసిన మంచి పనులు అందరికీ తెలియాలి. చారిత్రాత్మక విజయం అందించిన ప్రజలకు మనం సంక్షేమం, అభివృద్ధి అందించాలి.

## సిట్ విచారణను స్వాగతిస్తున్నా...

- శ్రీవాణి లెక్కలు కూడా తేల్చాలి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



విజయవాడ, మహానాడు: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడంపై ఐజీ స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయంతో తిరుమలలో చోటు చేసుకున్న ఈ అపవిత్రత ఎవరివల్ల ఎందుకు జరిగిందనే విషయం బయటకు వస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇదే సందర్భంలో తిరుమలలో శ్రీవాణి టిక్కెట్ల వ్యవహారంపైనా నిపుణులతో విచారణ చేపట్టాలని కోరుతున్నాను. భగవంతుడికి చేసే సేవల విషయంలోనే కాదు ఆర్థిక పరమైన అంశాలలోనూ గత పాలకులు ఏ విధమైన పెడపోకడలు అవలంబించారో ప్రజలకు తెలియాల్సిన సమయం ఇది. ధర్మో రక్షతి రక్షితః .

### అన్నయ్య పేరు గిన్నిస్ రికార్డుల్లోకి వెళ్ళడం సంతోషదాయకం

అన్నయ్య చిరంజీవికి సినీ ప్రపంచంలో రికార్డులు, విజయాలు కొత్త కాదు. ఈ రోజు అన్నయ్య గారి పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో లిఖితం కావడం ఎంతో ప్రత్యేకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వేరొక ప్రకటనలో పేర్కొన్నారు. 156 చిత్రాలు... 537 పాటలు... 24 వేల స్టెప్స్ తో అలరించిన నటుడిగా చిరంజీవి పేరు నమోదు కావడం ఎనలేని సంతోషాన్ని కలిగించింది. 'ద మోస్ట్ ప్రొలిఫిక్ ఫిల్మ్ స్టార్ ఇన్ ఇండియన్ సినిమా' అని గౌరవించడం ప్రతి ఒక్కరికీ ఆనందాన్నిస్తోంది. అన్నయ్య చిరంజీవికి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను.



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి విరాళం అందజేసిన గీతం యూనివర్సిటీ.. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెక్‌ను అందజేసిన గీతం ప్రెసిడెంట్, ఎంపీ శ్రీభరత్.

# కరుడుగట్టిన హిందూ ద్రోహి జగన్!

● టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

విజయవాడ, మహానాడు: ప్రపంచంలోనే అత్యంత కరుడుగట్టిన హిందూ ద్రోహి, హిందూ ద్వేషి జగన్. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాల్ని జగన్ దెబ్బతీశారు. స్వామివారి ప్రసాదంలో జగన్ చేసిన పాపం గురించి తెలుసుకున్నాక ప్రతిరోజు, ప్రతి హిందువు వెంకటేశ్వరుడి ముందు నిలబడి క్షమించమని కోరాల్సిన పరిస్థితి వచ్చింది. జరగరాని తప్పు జరిగిపోయింది క్షమించమని వేడుకోవాల్సి వచ్చిందని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం మీడియాతో ఏమన్నారంటే... ఎంతో భక్తి భావంతో నైవేద్యంగా సమర్పించే ప్రసాదాన్ని జగన్ ప్రభుత్వం అపవిత్రం చేసింది. భక్తులకు అందించిన ప్రసాదంలో యానిమెల్ ఫ్యాట్ ఉండడం క్షమించరాని నేరం.

రాష్ట్రాన్ని పాలించిన ఒక దుర్మార్గుడు చేసిన పాపం ఇది. జంతు పదార్థాలతో మిళితమై, కలుషితమైన నెయ్యితో శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూలను తయారు చేయడం మహా అపచారం. ఘోరమైన పాపం జరిగింది స్వామీ దయచేసి మమ్మల్ని క్షమించండి స్వామీ అని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి హిందువు వేడుకుంటున్నారు. ఆ వెంకటేశ్వర స్వామి ముందు నిలబడి క్షమించమని వేడుకునేలా జగన్ చేశాడు. జగన్ అనే హిందూ ద్రోహి, ద్వేషిని ప్రపంచం క్షమించదు. పవిత్రంగా భావించే స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేశారు. లడ్డూ ప్రసాదం అపవిత్రమైందని, జీవితంలో ఇటువంటి వార్త వినాల్సి వస్తుందని కలలో కూడా ఎవరూ ఊహించి ఉండరు.

తిరుపతి ప్రసాదంలో యానిమెల్ ఫ్యాట్ ఉందన్న వార్త వినగానే ఒక్కసారిగా గుండె పగిలినంత పనైంది. ఇంత స్పష్టంగా ల్యాబ్ రిపోర్టు ఆధారంగా తప్పు బయటపడినా.. మీడియా ముందుకొచ్చి జగన్ బుకాయిస్తున్నాడు. చాలా తేలిగ్గా మాట్లాడుతున్నారు. ఇంత ఘోరమైన తప్పు చేసి సిగ్గు లేకుండా బుకాయించడమా? జగన్ మీడియా ముందుకొచ్చి ఇలా కామన్ గా జరుగుతుంటుందని మాట్లాడటం తప్పు. జగన్ ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చే సమయంలో జగన్ ముఖంలో బాధ అనేది ఏ కోశాన లేదు. అయ్యో ఇంత పాపం జరిగిందా అనే పాశ్చాత్తాపం జగన్ లో ఎక్కడ కనబడలేదు. ఇంతటి పాపం కలలో కూడా ఎవరూ చేసి ఉండరు.

### జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే...

తిరుపతి ప్రసాదం లడ్డూ విషయంలో జగన్ అన్నీ అబద్ధాలు వండి వార్చారు. చంద్రబాబు అబద్ధాలు మాట్లాడారని జగన్ అంటున్నారు. ఆ భగవంతుడే నాతో నిజం మాట్లాడించాడని చంద్రబాబు చెప్పారు. ఏ ఆర్ ఫుడ్ నుంచి నేతి కొనుగోలు ప్రారంభం అయింది జగన్ హయాం నుంచే... అతను దిగిపోయే నాటికి నెయ్యి కొనుగోలు కు సంబంధించిన టెండరు మార్చి 12, 2024 న పిలిస్తే.. మే 8, 2024న ఏఆర్ ఫుడ్ కు అనుకూలంగా టెండర్ ఖరారు చేసి, మే 15, 2024న నెయ్యి కొనుగోలు పర్చస్ ఆర్డర్ కూడా విడుదల చేశారు. ఆ మరుసటి రోజు నుండే ఏ ఆర్ ఫుడ్స్ టీటీడీకి కలుషిత నెయ్యి సరఫరా ప్రారంభించింది.

జూన్ 12న ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తరువాత టీటీడీకి నూతన ఈవో శ్యామలర్ రావు నియామకం జరిగిన తరువాత చంద్రబాబు ప్రసాదాల నాణ్యత విషయమై భక్తుల నుండి పదే పదే వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని ప్రసాదాలు, అన్నదానాలకు సంబంధించి వాడుతున్న ముడి సరుకుల నాణ్యతను పరీక్షించమని ఆదేశించారు. ఏఆర్ ఫుడ్స్ వారు సరఫరా చేస్తున్న నెయ్యి పై కూడా దృష్టి సారించి దానిలో నాణ్యతా లోపం ఉందని ప్రాథమికంగా గుర్తించి మరిన్ని సాంకేతికపరమైన పరీక్షల కోసం గుజరాత్ లోని ఎన్డీడీబీ ల్యాబ్ కు నెయ్యి శాంపిళ్ళు పంపించారు. జులై 12 వ తేదీన మాత్రమే ఏఆర్ ఫుడ్ నుంచి నెయ్యి వచ్చిందని జగన్ అంటున్నారు. ఆ తర్వాత నెయ్యే రాలేదంటున్నారు. ఇందులో అర్థంలేదు. జులై నెలలో చంద్రబాబే ముఖ్యమంత్రి అనే రీతిగా మాట్లాడుతున్నారు. మా ప్రభుత్వం లేదని జగన్ బొంకుతున్నారు. తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రజలు నిజాలు తెలుసుకోవాలి. మార్చి 12, 2024న నెయ్యి కొనుగోలుకు టెండర్ పిలిచారు. ఆ సమయంలో సీఎం ఎవరో జగన్ చెప్పాలి. మే 15 నుంచి ప్రారంభమై టీడీపీ అధికారంలోకి వచ్చిందో శ్యామలరావుని ఈవోగా నియమించారో తెలుసుకోవాలి. గత అయిదేళ్ళలో లడ్డూ ప్రసాదాలపై, అన్నదానాలపై అనేక ఫిర్యాదులు చేశారు. స్వామివారి భక్తులు ధర్నాలు కూడా చేశారు. అయినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. చలనం లేదు. కర్నాటక మిల్క్ ఫెడరేషన్ ఛైర్మన్ బీమా నాయక్ 2013 నుంచి 2018 మధ్య టీటీడీకి, నందినికి దాదాపుగా నాలుగు వేల టన్నుల నందినీ ఘీ సరఫరా చేసిందని కర్నాటక మిల్క్ ఫెడరేషన్ ఛైర్మన్ చెప్పారు. 2019లో 2 వేల టన్నుల నెయ్యి ఐదేళ్ళ జగన్ పాలనలో ఎన్నో ఆలయాలు కూల్చేశారు.

జగన్ హయాంలో రథాలు తగులబెట్టారు.. విగ్రహాలు పగలగొట్టారు. జగన్ రెడ్డి హిందూ ద్రోహి. రామతీర్థంలో రాములవారి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. తాడేపల్లి కొంపలో కూర్చుని పైశాచిక ఆనందం పొందుతున్నారు. జగన్‌రెడ్డి.. నువ్వు యాంటీ హిందువువి. ప్రధానికి జగన్‌రెడ్డి లేఖ రాయడం విడ్డూరం. చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే ప్రధానికి లేఖ రాస్తున్నావు. చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు. తెలుగు దేశం హయాంలో వేల టన్నుల స్వచ్ఛమైన నందిని నెయ్యి సరఫరా చేశామని కర్నాటక మిల్క్ ఫెడరేషన్ ఛైర్మన్ మీడియా ముందుకు వచ్చి చెప్పారు. ఆయన ప్రెస్ మీట్ ని కూడా యూట్యూబ్ లో చూడొచ్చు.

జగన్ వి అన్నీ పచ్చి అబద్ధాలు. నరేంద్ర మోడీకి రాసిన లేఖలో తప్పుడు సమాచారం ఇచ్చారు. ఏది రాస్తే అది గొర్రెల్లా నమ్మేస్తారని జగన్ అనుకుంటున్నారు. ఏదైన రిపోర్టు గురించి ప్రస్తావన తెచ్చినప్పుడు మనం ఆ రిపోర్టులో ఎన్ క్లోజ్డ్ మెన్షన్ రిపోర్టు కాపీ అని పెట్టి ఆ రిపోర్టును ఎన్ క్లోజ్ చేస్తాం. యానిమెల్ ఫ్యాట్ లేదని నిర్ధారించారని చెబుతున్నారు. చెప్పినప్పుడు ఆ కాపీని ఎందుకు జతచేయలేదు? రిపోర్టులో తాటికాయంత అక్షరాలతో ఉంది. లాడ్, బీఫ్ టాలో, ఫిష్ ఆయిల్ ఉన్నట్టు తాటికాయంత అక్షరాలతో రాసి ఉంది. ఈ విషయాలు జగన్ కు తెలుసు. వాస్తవాలు తెలిసి బుకాయిస్తున్నావు. నీ లేఖకు కనీసం రిపోర్టు కాపీని కూడా జతచేయలేదు. జగన్ చేసిన పాపమేంటో జగన్ కు తెలుసు. అందుకనే రిపోర్టు కాపీని జతపరచలేకపోయారు.

ఈ రిపోర్టులో కొన్ని స్పెషల్ కండిషన్స్ రిపోర్టులో మెన్షన్ చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వీళ్ళ ఫైండింగ్స్ నిజం కాకపోవచ్చు. ఈ రిపోర్టు పబ్లిక్ డొమైన్ లోనే ఉంది. కామెన్సెన్స్ గా ఆలోచించాలి. ఆవులో కొన్ని లోపాలుంటే రిపోర్టులో తేడా ఉండొచ్చని రాశారు. ఒక్క ఆవు వేల టన్నుల నెయ్యి తయారు చేసే పాలు ఇస్తుందో లేదో ఆలోచించాలి. సూపర్ కౌస్ ఎక్కడా లేవు. జగన్ ఆలోచనా ధోరణి సరిగా లేనట్లు స్పష్టమౌతోంది. ప్రెస్ మీట్ లో రిపోర్టు చదవడానికే కిందామీద పడ్డాడు. నీకున్న చదువు పరిజ్ఞానమేంటో ప్రెస్ మీట్ లో చూపారు.

ప్రజల్ని ఏదో ఒక విధంగా తప్పుదోవ పట్టించాలనేదే జగన్ ఉద్దేశం. పచ్చి అబద్ధాలు వండి వార్చుతున్నారు. జగన్ చేసిన పాపం నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక హిందువుకి స్పష్టంగా అర్థమైంది. దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నీ దిష్టి బొమ్మలు తగలేస్తున్నారు. అవసరమైతే సీబీఐ ఎంక్వైరీ వేయడానికి కూడా ఈ ప్రభుత్వం వెనకాడదు. దీని వెనుక ఉన్న పాపాత్ములందరికీ కఠినాతికఠినమైన శిక్ష పడాలని ప్రపంచంలోని హిందువులతో పాటు అన్ని మతాలవారు కోరుకుంటున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 23, సెప్టెంబర్ 2024||


## తిరుమల నెయ్యి ట్యాంకర్లకు జీపీఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్

● కర్ణాటక మిల్క్ ఫెడరేషన్

**బెంగళూరు,మహానాడు:** తిరుమలకు పంపే నందిని ఆవు నెయ్యి ట్యాంకర్లకు జీపీఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ అధికారులు తెలిపారు.

ఎలక్ట్రిక్ లాకింగ్ సిస్టమ్ వల్ల మార్గమధ్యలో ఎవరూ ట్యాంకర్‌ను తెరవలేరని, టీటీడీ అధికారులు ఓటీపీ ఎంటర్ చేస్తేనే తెరుచుకుంటుందని అన్నారు. నెల రోజుల క్రితమే టీటీడీకి నెయ్యి సరఫరాను పునరుద్ధరించామని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ వివరించింది.




## ప్రక్షాళన అత్యవసరం!

తిరుమల కొండపై ఉన్న ఉన్నత పాఠశాల విద్యార్థుల సమస్యలపై 1977 – 78 కాలంలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకుడిగా నేను ఒక సమావేశం నిర్వహించడానికి వెళ్ళా. తిరుమలపై సమావేశాలు నిర్వహించకూడదని ఉపాధ్యాయులు చెప్పారు. మారు మాట మాట్లాడకుండా, దేవస్థానం అమలు చేస్తున్న నిబంధనలను మనస్ఫూర్తిగా గౌరవించి వెనుదిరిగి వచ్చేశాను.

గత కొంతకాలంగా చూస్తున్నాం, చట్టసభల సభ్యులు, మంత్రులు హంగూ ఆర్భాటంతో దేవుడ్ని దర్శనం చేసుకొని బయటకు రాగానే, తిరుమల కొండపైనే ప్రసారమాధ్యమాల ప్రతినిధులతో నోటికొచ్చినట్లు కుసంస్కారంగా సంకుచిత రాజకీయ వ్యాఖ్యలు, కువిమర్శలు చేయడం పరిపాటిగా మారింది కదా!

"భగవంతుడు సర్వాంతర్యామి" అని భక్తుల విశ్వాసం కదా! అవినీతి రాజకీయ నాయకులు – పాలకులు అవినీతిని "సర్వాంతర్యామి"గా విస్తరించేశారు కదా!

అవినీతిపరులకు దేవుడంటే భయం ఏ మాత్రం లేదనుకుంటా! ఎందుకంటే! కానుకల రూపంలో అవినీతి – అక్రమార్జన – దోపిడీ సొమ్ములో కొంత వాటాను దేవుడి హుండీలో వేస్తున్నారు కాబట్టి! కొన్నేళ్ళ క్రితం గనుల మాఫీయా లీడర్ గాలి జనార్ధన్ రెడ్డి, అత్యంత ఖరీదైన నగలు దేవుడికి సమర్పించుకున్నారని ప్రసారమాధ్యమాల్లో వార్త చూసినట్లు గుర్తు!


కల్తీ – అనైతిక – అవినీతి – అక్రమార్జనపరుల నుండి "తిరుమల లడ్డు" పవిత్రతతో పాటు ప్రజలను కూడా రక్షించండి!

రైతులకు కావలసిన విత్తనాలు – పురుగు మందులు – రసాయనిక ఎరువులు – పశువుల దాణా అన్నింటిలోనూ కల్తీనే కదా! పర్యవసానంగా తల్లి పాలు – కొబ్బరి నీళ్ళుతో పాటు అన్నీ కల్తీ అయిపోయాయన్న ఆవేదనతో సమాజం సతమతమౌతున్నది కదా!

నేటి అవినీతి సమాజంలో దేవాలయాల్లో ప్రసాదం మొదలుకొని.. ఆధునిక దేవుళ్లైన వైద్యులు సూచించే ఔషధాల వరకు కల్తీ – నాసిరకమే కదా! ఇహ! ఆవు – గేదె పాలు – నెయ్యి కల్తీ చేయకుండా అక్రమార్జనపరులు, పాపభీతితో ఉంటారా!

ప్రభుత్వ పెద్దలు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తామంటున్నారు కదా! ప్రజలకు నాణ్యమైన దేవుని ప్రసాదంతో పాటు, నాణ్యమైన ఆహారం – ఆరోగ్యం – విద్యనందించడం – ఉపాధి కల్పించడం ప్రభుత్వాల బాధ్యతగా గుర్తించాలి!

విద్య – వైద్య రంగాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం చేసిన – చేస్తున్న కృషి వల్ల సమాజానికి ఎంతో మేలు వనగుడుతున్నది కదా! చరిత్ర పుటలు తిరగేస్తే రెండవ కృష్ణదేవరాయలు కాలంలో దేవస్థానాలు రైతులకు, సాగునీటి సరఫరా కోసం చెరువులు నిర్మించి – నిర్వహణ –



మరమ్మతులు చేసేవట. తిరుమల దేవస్థానం కూడా తిరుపతి ప్రాంతంలో చెరువును నిర్మించిందని చరిత్రకారుల మాట.

కరవు పీడిత ప్రాంతాల్లో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణానికి, తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను కొంత భాగం వెచ్చిస్తే, "మానవ సేవే మాధవ సేవ" అన్న సూక్తికి పరమార్థం ఉంటుందేమో!

**- టి. లక్ష్మీనారాయణ**
**ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక**



**'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా క్రోసూరు మండలం అందుకూరు గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసన సభ్యుడు భాష్యం ప్రవీణ్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలను వివరించారు. గ్రామంలో ప్రజా వేదిక నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురుని పరామర్శించారు.**





## ఇది ప్రజాప్రభుత్వం

● రేబాల ప్రాంతంలో కాలువలలో పూడిక తీతకై 2 ప్రొక్లెయిన్లు ఏర్పాటు చేస్తా
● కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డి పాళెం,మహానాడు:** గత ప్రభుత్వంలో నాయకుల్లా అక్రమ గ్రావెల్ తవ్వకాలు అక్రమ ఇసుక అమ్మకాలకు టిడిపి నాయకులు దూరంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు.

"ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం రేబాల గ్రామంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఇల్లిల్లూ తిరిగి 100 రోజుల పాలనలో చంద్రబాబు నాయుడు పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరు– వివాద రహిత కోవూరుకు కట్టుబడి ఉన్నట్టు తెలిపారు.

అవినీతి అక్రమా లను సహించనన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇంటింటికెళ్లి 100 రోజుల్లో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు వివరించాలని కోరారు.

స్థానికుల అభ్యర్థన మేరకు విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మరో రెండు వారాలలో రేబాల ప్రాంతంలో కాలువలలో పూడికలు తీసేందుకు రెండు ప్రొక్లెయిన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గ ప్రజానీకం కోసం నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరి శివరామ కృష్ణా రెడ్డి, రేబాల సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎం వి శేషయ్య, బత్తుల హరికృష్ణ, సూరా శ్రీనివాసులు రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, సయ్యద్ రియాజ్, బుచ్చి తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల ఆంధ్రను చంద్రబాబు అభివృద్ధి వైపు నడిపిస్తున్నాడు

పుట్టపర్తి నియోజకవర్గ
ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**నల్లమాడ,మహానాడు:** అప్పుల ఆంధ్రప్రదేశ్‌ను ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న చంద్రబాబు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.

నియోజకవర్గంలోని నల్లమాడ మండలం వెళ్ళమద్ది పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారని వెల్లడించారు.

వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. గత ఐదేళ్లలో జగన్ ఒక ఉద్యోగం ఒక పరిశ్రమ ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ నన్ను తీసుకొచ్చి



ఐదు రూపాయలకే కడుపునిండా భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు.

అతి త్వరలో నియోజకవర్గంలోని కొత్తచెరువు ఓడి చెరువు నల్లమాడ అమడుగూరు బుక్కపట్నం మండలాల్లో అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తామని తెలిపారు. నల్లమడ మండలానికి ప్రస్తుతం 3 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు మంజూరు చేశామని చెప్పారు.

## తప్పదు దుష్టశిక్షణ..

కోటికిపడగెత్తిన భాగ్యవంతుడు..!
కూటి కోసం శ్రమపడే నిర్భాగ్యుడు..ఆయనకు సమ భాగ్యులే!
నీరు పల్లమెరిగినట్టు..!
భగవంతుని దయా కృపాకటాక్షాలు..కూడా..!
అభాగ్యులు..!
దుష్టవర్తనులు..!
దైవదూషణ చేసేవారి వంకే ప్రవహిస్తాయి.
దుష్టులను శిక్షించే ముందు వారికొక అవకాశం ..!
ఉరి తీసే ముందు ఆఖరి కోరిక తీరుస్తారు..దేవుడిచ్చిన వరం కొనసాగింపే అది..సంప్రదాయంగా కొనసాగుతున్నది ఈనాటి వరకు..!
కోట్లాది భక్తులు..యుగాలు తరబడి ఆరాధిస్తుంటే..ఆ సంప్రదాయానికి..ఆ విశ్వాసాలకు..మనోభావాలకు తిలోదకాలు ఇస్తుంటే..!

స్వామివారికి అపచారాలు జరుగుతుంటే..!
స్వామి వారి అర్చనకంకితమైన చేతులు..నోరు అన్యులను కీర్తిస్తుంటే..!
భక్తుల ను మనోవ్యాకులతకు గురిచేస్తుంటే..!
సహించారు..భరించారు..!

బరితెగింపు..!
అమృత తుల్యం..పరమపవిత్రం..!
అపురూపం..!
దేవదేవుని లడ్డూప్రసాదం..!
జగన్ గేంగ్ చేసిన అపచారం..!
ఎంత దిగజారారు..!
డబ్బుల కక్కుర్తి..!

అంతకు మించి ప్రతిష్ఠ దెబ్బతీసే కుట్ర..!
సుబ్బారెడ్డి..ధర్మారెడ్డి..కరుణాకరరెడ్డి..!
మీకేమి పోయేకాలం..!
దోచుకున్నారు..!
దాచుకున్నారు..!
ఏమిచేద్దామనుకున్నారు..!?
మీరు చేసిన పాపం శాపమై వెంటాడదా..!?



కలియుగాంతమున..ప్రజలు స్వార్థపరులై..సామాజిక స్పృహ కోల్పోయి..!
భగవంతుని మీద భారం వేసి బాధ్యత నుండి తప్పించుకుంటే...!
తప్పదు దుష్ట శిక్షణ..!

భగవంతుడు తనపని తాను చేస్తాడు.
ఏ కరుణా కటాక్షాలు ప్రవహింప చేసాడో..దాన్నే పెను ముప్పు గా మారుస్తాడు.
పాప ఫలం అనుభవించక తప్పదు.

ఏడుకొండల వెంకన్నకు అపచారం చేసినవాడు ఎవడూ



తప్పించుకోలేదు.
ప్రతి గురువారం చిన్నోడో..పెద్దోడో ఒక దొంగ దొరుకుతాడు.
ప్రపంచానికి తెలిసినా తెలియకపోయినా..దైవద్రోహులు శిక్షింపబడుతూ ఉంటారు.
ఇది తెలిసీ కొంత మంది కామ క్రోధ మద మాత్సర్యాలకు లోనయ్యి..అపచారాలకు పాల్పడుతున్నారు.
తప్పదు పాప ప్రక్షాళన!

**- విజయ్**



## లడ్డులో కల్తీ నెయ్యి అని చెప్పేందుకు
# లడ్డు తిన్న ప్రతి భక్తుడు సాక్ష్యమే

శ్రీ వెంకటేశ్వర స్వామికి ఎంతో ప్రీతిపాత్రమైన ప్రసాదం లడ్డు. ఆ లడ్డును తిరుమల క్షేత్రంలో ఎంతో భక్తి శ్రద్ధలతో, ఎంతో పవిత్రతతో, శుచి శుభ్రతతో, శ్రీ వైష్ణవులు తయారుచేసి ముందుగా స్వామివారికి నైవేద్యంగా సమర్పించిన తర్వాత, భక్తులకు ప్రసాదంగా వితరణ చేస్తారు. ఎప్పటినుండో, అనాదిగా ఆ లడ్డు ప్రసాదంలో పదార్థములు కలుపుతున్న బూందీ, ఆవునెయ్యి , జీడిపప్పు, యాలకులు, ద్రాక్ష, పచ్చ కర్పూరం లాంటివి కలపవలసిన పాళ్ళలో కలిపితేనే దాని రుచి, దాని పవిత్రత ఎంతో కాలం నుంచి ఉంటూ వచ్చింది. ఈ లడ్డు ఎంత ప్రసిద్ధి పొందిందో మన దేశంలోనే కాదు, ఇతర దేశాలకు కూడా తెలుసు. అది ఎవరి గొప్పో కాదు. ఆ స్వామి వారు ఈ భక్తులకిచ్చే పవిత్ర,అతి పవిత్రమైన ప్రసాదం.

కానీ ఈ ప్రజాస్వామ్య దేశంలో దురదృష్టం కొద్దీ.. రాజకీయాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధులతో సహా భాగమైపోయాయి కాబట్టి, ఇటువంటి నీచులు ఈ అపచారాలు చేస్తున్నారు. నిజంగా స్వామి మీద ఈ నీచులకు ఇసుమంత భక్తి ఉన్నా, ఈ దుష్టులు ఈ పని చేసి ఉండేవారు కాదు. కానీ పాపం చేసినవాడు ఏదో రకంగా ఆ పాపం బయటకు రావాలి. వాళ్లు శిక్షలు అనుభవించాలి. దానికి ఇదొక మార్గం అనుకోవాలి.

అసలు జగన్మోహన్ రెడ్డికి, వారి తండ్రిగారికి హిందూ ధర్మం మీద నమ్మకం లేక, తమ ఇష్టం వచ్చిన వారిని ఆ స్థాయి ఉద్యోగ అర్హతలు లేకపోయినా, తిరుమలలో ఈవోలు, జేఈవోలుగా ఇతర పదవులలో నియమించుకొని, తన ఇష్టం వచ్చినట్టుగా పరిపాలన చేశాడు.

అయితే ఇక్కడ ఒకటి గమనించాలి. స్వామివారికి అపచారం జరిగితే గతంలో రాజశేఖర్ రెడ్డి.. తిరుమల ఏడుకొండలు హిందువులకు కాదు. రెండు కొండలు మాత్రమే హిందువులకు. మిగతా ఐదు కొండలు అన్ని మతస్తులకు అని చెప్పి.. తన అధికారాన్ని ఉపయోగించి ఒక ప్రయత్నం మొదలుపెట్టాక, హిందూ సంఘాల ఆందోళనలతో వెనక్కి తగ్గారు. తర్వాత వారు ఏమైపోయారో ఈ దేశ ప్రజలకు తెలుసు.

అర్హత లేని, పాపాలు చేసిన ధర్మారెడ్డిగారు జేఈఓగా ఈవోగా బాధ్యతలు తీసుకొని, భక్తి పూర్వకంగా లేకుండా ఉద్యోగాలు చేస్తే, ఏమైందో వారి కుటుంబంలో వారికి తెలుసు దేశ ప్రజలందరికీ తెలుసు.

బ్రహ్మోత్సవాలకు సతీ సమేతంగా, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించే ఆచారం ఉన్నప్పటికీ.. దానిని తుంగలో తొక్కి ఒక్కడే వచ్చి, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పరిస్థితి మనం మర్చిపోలేదు.

అధికారులు, ఆగమ శాస్త్ర పండితులు కూడా ఆయనకు చెప్పకపోవడం కూడా అపచారమే. హిందూ ధర్మం మీద విశ్వాసం లేకపోతే దేవాదాయ శాఖ మంత్రి గారిని సతీ సమేతంగా పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించడం సాంప్రదాయం.

ఈ నెయ్యి బాగోతం బయటపడ్డాక, జగన్మోహన్ రెడ్డి పత్రికా విలేఖరుల సమావేశం సందర్భంలో చేసిన వ్యాఖ్యలు మరో తప్పిదం. వారి మాటలు ఎలా ఉన్నాయంటే.. జరిగిందేదో జరిగింది. దీనికి ప్రచారం కల్పించి భక్తుల మనోభావాలు దెబ్బతినేట్టుగా చంద్రబాబు నాయుడు వ్యవహారం చేస్తున్నారని మాట్లాడారు.

నెయ్యి ట్యాంకరు తిరుమల కొండపైకి వచ్చిన తర్వాత, మూడు చోట్ల వివిధ రకాలైన చెకింగ్‌లు చేసి, మూడింటిలో నాణ్యత సరిపోయిందంటేనే అన్లోడ్ చేస్తారు. లేకుంటే వెనక్కి పంపించేస్తారని సత్య హరిశ్చంద్రుడు చెప్పినట్టుగా చెప్పాడు. ఆ విధంగా తను అధికారంలో ఉన్నప్పుడు 14 సార్లు జరిగిందని వెల్లడించారు.

ఇందులో వాస్తవం ఏంటంటే, తిరుమలకు సరఫరా చేస్తున్న ఆహార పదార్థాలలో నాణ్యత లేదని నిరుడు వెలుగులోకి వస్తే.. కేంద్ర హోం శాఖ నియమించిన నిపుణుల బృందం 2023 జూన్, జూలై నెలలో తిరుమలలోని పరిస్థితిని అధ్యయం చేసింది. ఆహార భద్రత చట్టం నిబంధనలను, సరఫరాదారులు పాటించేలా టీటీడీ చూడడం లేదని అది గుర్తించింది.

నాణ్యత పరీక్షలకు అవసరమైన పరికరాలు, అక్కడి ల్యాబ్ లో లేవని ఆ నిపుణుల బృందం గమనించింది. ఈ మేరకు ఒక నివేదికను కూడా రూపొందించింది. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతూ, తనను ఎవరో చూడడం లేదనుకుంటుంది. మరి మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన నెయ్యి ఆర్డర్ AR డైరీ వారు, సప్లై చేస్తే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం దానిని పరీక్షకు దేశంలో ఉన్న అత్యుత్తమమైన గుజరాత్ లోని NDDB డైరీ డెవలప్మెంట్ బోర్డ్ ల్యాబ్ లో (ఇది కేంద్ర ప్రభుత్వ సంస్థ) పరీక్ష జరిపి, 20% నాణ్యత మాత్రమే ఉన్నదని తేల్చిన తరువాత, ఈ జగన్మోహన్ రెడ్డికి మాట్లాడడానికి నోరు ఎలా వచ్చిందో వారే తెలపాలి.

జగన్ రెడ్డి బిజెపికి సగం తెలుసు. సగం తెలియదని కామెంట్ ను లోతుగా విశ్లేషిస్తే.. అయిపోయిన దానికి ఏమి చేయగలము ఎక్కువమంది హిందువులకు తెలిసి, వారి మనోభావాలు దెబ్బతినకుండా చంద్రబాబు నాయుడుని ఆపవచ్చు కదా! దానికి తగిన ప్రచారం కల్పించకుండా ఉంటే సరిపోతుంది కదా! అనే అభిప్రాయంతో ఉన్నట్లుగా అర్థమవుతుంది. ఈ రకమైన ప్రేలాపనలు ఆపండి మర్యాదగా ఉంటుంది. మీ పార్టీ లాగా బిజెపి ఏమి అలాటప్ప పార్టీ కాదు.

మన ఇండ్ల దగ్గర, మన గ్రామాలలో స్వచ్ఛమైన నెయ్యి ఎవరికి కావాల్సిన మోతాదులో వారు వాడుతుంటారు. ఆ నెయ్యి కేజీ 650 నుండి 700 రూపాయల వరకు అమ్ముతున్నారు. స్వామివారికి అప్పటివరకు కర్ణాటక డైరీ కి సంబంధించిన నందిని కంపెనీ ఆవు నెయ్యిని సప్లై చేస్తూ ఉండేది.

ఆ నెయ్యితో స్వామివారికి తీర్థ ప్రసాదాలు చేసి, స్వామివారికి నైవేద్యం పెట్టి భక్తులకు పంచుతుండేవారు. కానీ ప్రస్తుతం తమిళనాడుకు చెందిన ఏఆర్ డైరీ కేజీ నెయ్యి 320 రూపాయలకు, సప్లై చేస్తున్నట్టుగా మనకు తెలుస్తుంది. మరి ఇందులో కల్తీ లేక ఏముంటుంది? ఈ నెయ్యితో లడ్డు తయారుచేస్తే అది తిన్న ప్రతి భక్తుడికి అర్థమయిపోతుంది.

అనాదిగా ఈ కోట్లాదిమంది భక్తులు ఆ దేవదేవునికి మొక్కులు చెల్లించుకుని, బిడ్డ పుడితే తలనీలాలు సమర్పించి మొదటగా అన్న ప్రసాదంతో పాటుగా.. స్వామివారి లడ్డును కూడా ఆ బిడ్డకు తినిపించే ఆచారం ఈ హిందూ భక్తులకు ఉంది. ఆ లడ్డు నాణ్యత, రుచి, రంగు, పరిణామము (సైజు, తూకం) అందులో ఉండవలసిన అన్ని వస్తువులు ఈ దేశ ప్రజలందరికీ సుపరిచితమే.

పుట్టిన బిడ్డ నుండి ఆ లడ్డు ప్రసాదాన్ని అంత పవిత్రంగా భావిస్తారు. మరి అటువంటి పవిత్రమైన లడ్డూకు వాడే నెయ్యిలో పంది మాంసంతో సహా కల్తీ కలిపారు.

అంటే అంత నీచ, నికృష్టపని చేసిన వారికి, చేయించిన వారికి, అమలు చేసిన వారికి భగవంతుడు కఠినాతి కఠినమైన శిక్షణ శిక్షించక తప్పదు. దానికి కారణం ఆ పరిపాలిస్తున్న ప్రభుత్వ పెద్దలకు కాక ఎవరికి వేయాలి?

ఈ జరిగిన తప్పుకు శ్రీ వెంకటేశ్వర స్వామే విపరీతమైన ప్రచారం కల్పించుకొని, భక్తుల చేత పాప ప్రక్షాళన చేయించుకొని, (అందులో భాగమే శ్రీ పవన్ కళ్యాణ్ గారి 11 రోజులు దీక్ష) జగన్మోహన్ రెడ్డి కి ఈ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో పనికిరాడని.. ప్రజలందరూ చీకొట్టేటట్టుగా నిర్ణయం చేసుకొని, ఈ హిందూ సమాజం నుంచి వెలివేసినట్టుగా చేసి, జరిగిన తప్పుకు సరిపోయే శిక్ష వేస్తాడని భక్తులందరూ భావిస్తున్నారు.

**- కరణం భాస్కర్**
రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు
73861 28877

జనం గుండె చప్పుడు

# మహానాడు

5

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 23, సెప్టెంబర్ 2024||




- శ్రీవారి మహాప్రసాదం కల్తీ దుర్మార్గం
- వైసీపీ హయాంలోని ఆ ప్రసాదాన్నిఅయోధ్యకు పంపారు
- హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం
- తప్పు చేసినవారిని జగన్ ఏ విధంగా సమర్థిస్తారు?
- చర్చి, మసీదులో ఇలా జరిగితే దేశం అల్లకల్లోలమయ్యేది
- ప్రపంచం అంతా మాట్లాడేది.... గ్లోబల్ న్యూస్ అయ్యేది...
- ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన అనంతరం మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- గుంటూరు జిల్లా నంబూరు శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో దీక్ష మాలధారణ

## క్యాబినెట్, అసెంబ్లీలో చర్చించి..

# 'అపవిత్రు'లపై చర్య!

**నంబూరు, మహానాడు:** తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి నైవేద్యంగా సమర్పించే మహాప్రసాదం లడ్డూను కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూకు వినియోగించిన నెయ్యిలో బీఫ్ ఫ్యాట్, పంది కొవ్వు, చేప నూనె, సోయా, సన్ ఫ్లవర్ లాంటి ఇతర నూనెలు ఉన్నట్టు ఎన్‌ఏడీబీ సీఏఎల్ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. వైసీపీ పాలన కాలంలో వేలెత్తి చూపినా వైసీపీ నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు.

### ఏ మతమైనా మనోభావాలు దెబ్బతినకూడదు

వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో చాలా అవకతవకలు జరిగాయి. ప్రసాదాల నాణ్యత తగ్గిపోయింది. శ్రీవారి లడ్డూను హిందువులు మహా ప్రసాదంగా భావిస్తారు. ఆ మహా ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. అయితే, ఈ స్థాయిలో కల్తీ జరుగుతోందని ఊహించలేదు. దారుణం ఏమిటంటే శతాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న రామ జన్మభూమి మందిరానికి ఇదే నెయ్యితో చేసిన లక్ష లడ్డూలు పంపించారు. ఇప్పుడు రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కూడా ప్రసాదాల నాణ్యతపై చర్చ జరుగుతోంది.



ఇలాంటి నేతిని వినియోగించి తయారు చేసిన లక్ష లడ్డూలను శతాబ్దాలుగా పోరాటం చేసి సాధించుకున్న రామ జన్మభూమి మందిరానికి తిరుమల తిరుపతి దేవస్థానం పంపి చాలా పెద్ద తప్పు చేసిందని అన్నారు.

హిందువులు మహాప్రసాదంగా భావించే లడ్డూకు వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలపడం నీచమైన చర్య అని, ప్రతి హిందువు, ధర్మాన్ని పాటించే ప్రతీ వ్యక్తి దీన్ని ఖండించి పోరాడాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. దీనిపై కేబినెట్, అసెంబ్లీలో చర్చించి దోషులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించిన నెయ్యి కల్తీ జరిగినట్టు నిర్ధారణ అయిన నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు.

గుంటూరు జిల్లాలోని నంబూరులో ఉన్న శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం ఉదయం వెళ్ళి దీక్ష తీసుకున్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదం అపవిత్రమైన నేపథ్యంలో క్షమించమని వెంకటేశ్వర స్వామిని కోరుతూ ఆయన దీక్ష మాలధారణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఏమన్నారంటే... తిరుమలను హిందువులు పరమ పవిత్ర పుణ్యక్షేత్రంగా భావిస్తారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ సంస్కరణల పేరుతో చాలా మార్పులు చేసింది. స్వామివారి పూజా విధానాలను మార్చేశారు. శ్రీవాణి ట్రస్టు పేరుతో రూ.10 వేలు వసూలు చేశారు. ఐదుగురు కుటుంబ సభ్యులు స్వామివారి దర్శనానికి వస్తే రూ.50వేలు వసూలు చేసి బిల్లు మాత్రం రూ. 500 చొప్పునే ఇచ్చారు. నాతోపాటు చాలా మంది రాజకీయ నాయకులు దీనిపై ప్రస్తావించాం. తప్పు జరుగుతుందని



గత ప్రభుత్వ పాలన కాలంలో 219 ఆలయాలను అపవిత్రం చేశారు. రథాలు తగలబెట్టారు. రామతీర్థం ఆలయంలో రాముడి విగ్రహానికి శిరచ్ఛేదం చేస్తే ఆనాడు పోరాడాం. ఏ మతమైనా మనోభావాలు దెబ్బ తిన కూడదు. రామతీర్థం ఘటనపై అందరూ బయటకు రావాలని కోరితే చిలకలూరిపేట నుంచి ముస్లిం సోదరులు బయటకు వచ్చి మద్దతు ఇచ్చారు. రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నామని వైసీపీ మాట్లాడుతోంది. రామతీర్థం దేవుడి విగ్రహం ధ్వంసం చేసినప్పుడే రోడ్డు మీదకు వచ్చేవాడిని. ఆ రోజు రాజకీయం చేయలేదు. అన్ని మతాలను సమానంగా చూస్తాను కనుకే సంయమనం పాటించాను. రామతీర్థం దోషులను పట్టుకొని శిక్షించాలని కోరితే పట్టుకోలేకపోయారు.

### వైసీపీ తప్పులకు ఫుల్ స్టాప్ పెట్టాలి

దాడులు జరుగుతున్నప్పుడు చూస్తూ కూర్చుకోడం కూడా తప్పే. ధర్మాన్ని పాడు చేసే హక్కు ఎవరికీ లేదు. పగ, ప్రతీకారం తీర్చుకునే ప్రభుత్వం కాదు మాది. వైసీపీకి తప్పులు చేయడం అలవాటు అయింది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. నెయ్యి కల్తీపై గత టీటీడీ బోర్డు బాధ్యత వహించాలి. చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, ఇతర పాలక వర్గంపై విచారణ జరగాలి, తప్పు ఎవరు చేశారో బయటకు తీయాలి. మాది కక్ష సాధింపు ప్రభుత్వం కాదు. అలాగే ఎవరైనా తప్పులు చేస్తే ఉపేక్షించే ప్రభుత్వం కూడా కాదు. టీటీడీ బోర్డు ఉన్నది ధర్మాన్ని పరిరక్షించడానికి మాత్రమే... దర్శనం టిక్కెట్లు మీ వారికి ఇచ్చుకోవడానికో, మీ ఇష్టానికి కాంట్రాక్టులు ఇవ్వడానికో కాదు. టీటీడీ బోర్డులో తప్పులు చేస్తూ, శ్రీవారిని అపవిత్రం చేస్తాం. మీరు మాట్లాడకూడదు అంటే కుదరదు. కచ్చితంగా కోపాలు వస్తాయి. మేము మాట్లాడతాం. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను ప్రశ్నిస్తాం, ఖండిస్తాం, చర్యలు తీసుకుంటాం.

### జగన్ ఎలా సమర్థిస్తారు?

తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా జగన్ వారిని ఎలా సమర్థిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్ష పడాల్సిందే. చర్చి, మసీదులో ఇలా జరిగితే దేశం అల్లకల్లోలం అయిపోయేది. ప్రపంచం అంతా మాట్లాడేది. గ్లోబల్ న్యూస్ అయ్యేది. అదే హిందువులకు జరిగితే మాట్లాడకూడదా..? సెక్యూలర్ వ్యవస్థకు విఘాతం కలుగుతుందా..? హిందువులకు మనోభావాలు ఉండవా? ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం. గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను. తిరుమలలో జరిగిన విధంగా ఒక చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా? ఒక మసీదుకు జరిగితే ఊరుకుంటావా? మరి తిరుమలలో అపవిత్రం జరిగితే ఎందుకు మాట్లాడకూడదు అంటున్నారు? మేము మాట్లాడతాం, మేము హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఏ మతం మీద దాడి జరిగినా మాట్లాడతాం, సనాతన ధర్మంపై దాడి జరిగినా మాట్లాడుతాను. తిరుమల ఘటనలో దోషులకు కఠిన శిక్ష పడాల్సిందే.

### సీఎంకు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేస్తున్నాను... గత ప్రభుత్వ హయంలో టీటీడీలో జరిగిన అవకతవకలు, అక్రమాలు, అపచారాలపై విచారణ జరగాలి, దోషులను శిక్షించాలి. నిన్న మీడియా ప్రతినిధులు సీబీఐకి ఈ కేసు తీసుకువెళ్తారా అని అడిగారు, క్యాబినెట్ లో చర్చ జరిగే విధంగా చూసి, దీనిపై నిర్ణయం తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా మేము సహకరిస్తాం. తిరుమలలో జరిగిన ఘటన ఇంకెప్పుడు భవిష్యత్తులో జరగకుండా చూసేలా మా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

### కల్తీ జరుగుతుంటే హిందూ అధికారులు ఎందుకు మాట్లాడలేదు?

తిరుమలలో ప్రతి రోజు దాదాపు 15వేల కిలోల



నెయ్యి వినియోగిస్తారు. ఒక కిలో నెయ్యి తయారీకి దాదాపు రూ.వెయ్యి ఖర్చవుతుంది. అలాంటిది రూ.360కే వస్తుందని ఒక మధ్యవర్తి చెబితే క్వాలిటీ చెక్ చేయకుండా ఎలా తీసుకుంటారు.? స్వామివారి ప్రసాదంలో కల్తీ జరుగుతుంటే హిందూ అధికారులు, బోర్డు సభ్యులు ఎందుకు మాట్లాడలేదు. వైసీపీ అంటే భయమా? లేక సుబ్బారెడ్డి అంటే భయమా? ఉద్యోగులు మౌనంగా ఉండి మహా అపరాధం చేశారు. ఈ అపరాధంతో నాకు సంబంధం లేక పోయినా ప్రాయశ్చిత్త దీక్ష తీసుకుంటున్నాను" అన్నారు.

### పూర్ణకుంభంతో స్వాగతం

ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టేందుకు నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి, అమ్మవార్లకు పవన్‌కల్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఈ దీక్ష 11 రోజులపాటు కొనసాగనుంది. దీక్ష ముగిసిన అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు.

అంతకు ముందు పార్టీ నాయకులు పవన్ కల్యాణ్ కి పూల వర్షంతో స్వాగతం పలికారు. శాస్త్రీయ నృత్యరీతులతో పలికిన ఈ స్వాగతం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు శ్రీ పిడుగు హరి ప్రసాద్, జనసేన నేతలు కల్యాణం శివ శ్రీనివాస్, అమ్మిశెట్టి వాసు, బండ్రెడ్డి రామకృష్ణ, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సనాతనధర్మ పునీతుడైన 'పవన్ కల్యాణ్'

- **11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షపై దేశవ్యాప్తంగా చర్చ**

**అమరావతి, మహానాడు:** అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం కల్తీ వ్యవహారం పై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ చేపట్టిన స్టాండ్ ను ప్రతీ ఒక్కరూ హర్షిస్తున్నారు. గత పాలకుల వికృత పోకడల ఫలితంగా తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మాలిన్యమైంది. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకం. లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం తన మనసు వికలమైందని పవన్ కల్యాణ్ ఇప్పటికే చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన ఆదివారం నుంచి నంబూరు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో చేపట్టిన 11 రోజుల ప్రాయాశ్చిత్త దీక్ష దేశవ్యాప్తంగా సంచలనమైంది. హిందువుల మనోభావాలు దెబ్బ తిన్నాయని, దేశవ్యాప్త హిందూ ధర్మపరిరక్షణకు ఆయన పూనుకున్నారని అన్నివైపుల నుంచి మద్దతు పెరుగుతుంది.

### 'పవన్' దీక్షకు గత పాలకులతీరే కారణం

వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### సనాతన ధర్మానికి అర్థం చెప్పిన పవన్ కల్యాణ్

భారతదేశంలో నివసిస్తున్న ఎవరైనా కులమతాలకు అతీతంగా సనాతన ధర్మాన్ని ఆచరించాలి. సనాతన ధర్మం అంటే మతం కాదు ప్రాచీన కాలం నుండి అనుసరిస్తున్న ఒక జీవన విధానంగా పవన్ కల్యాణ్ అర్థం చెప్పారు. ఆయన ఒక కులానికో, ప్రాంతానికో, మతానికో ప్రతినిధి కాదు. స్వచ్ఛమైన భారతదేశ ప్రజలకు ప్రతినిధిగా ఇప్పటికే నిరూపించుకున్నారు. మతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటేనని.. ఈశ్వర్, అల్లా, ఏసు అయినా ఒక్కరే అని నమ్మే వ్యక్తి పవన్. అలాగే ప్రతీ మత విశ్వాసాలను అమితంగా విశ్వసించే వ్యక్తి ఆయన. అటు రామాలయానికి రూ.30 లక్షలు విరాళం ఇచ్చి, ఇటు మసీద్ కి రూ. 25లక్షలు విరాళం ఇచ్చి తన లౌకికవాదాన్ని చాటిచెప్పారు. వారి దృష్టిలో భగవద్గీతైనా, బైబిలైనా, ఖురానైనా ఎంతో పవిత్రమైన గ్రంథాలే.. తన ఇంట్లో ప్రతేటా క్రిస్మస్ వేడుకలు జరుపుకొంటానని పవన్ ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రస్తావించడం తెలిసిందే. అలాగే ప్రతీరోజు పూజలు చేస్తారు. ఎన్నికల్లో తను నామినేషన్ వెయ్యడానికి వెళ్ళేటప్పుడు కూడా పిఠాపురంలో బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు, బషీర్ బాబా దర్గాలో దీవెనలు, కుక్కుటేశ్వర స్వామి ఆశీస్సులు అందుకొని సెక్యులరిజానికి సాక్షిగా పవన్ కల్యాణ్ నిలబడ్డారు.

### అవసరమైతే సీబీఐ ఎంక్వైరీ జరగాలి

లడ్డు ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురిచేసింది. ధర్మాన్ని పునరుద్ధరించు కొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్న మైందని.. అందులో భాగంగానే ఆయన ప్రాయాచ్ఛిత్తదీక్ష చేపట్టాల్సి వచ్చిందని వివరించారు. లడ్డులో వినియోగించే నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించి వేగవంత నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ఈ వ్యవహారంపై సీబీఐ ఎంక్వైరీకి ఆయన డిమాండ్ చేశారు.


జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 23, సెప్టెంబర్ 2024||


# లడ్డూ సంఘటన కలచివేసింది...

● మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**విజయవాడ, మహానాడు:** తిరుమల శ్రీవారి ప్రసాదాల తయారీ విషయంలో వస్తున్న వార్తలు నన్ను ఎంతగానో కలచివేశాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ విషయం గురించి ఫోన్లో మాట్లాడానని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుమల శ్రీవారు కోట్లాది భక్తుల ఇలవేల్పు. ఆ స్వామి ప్రసాదాన్ని ప్రతి భక్తుడు పరమ పవిత్రంగా స్వీకరించటం మాత్రమే కాదు, వారి ఆత్మీయులకు కూడా శ్రీవారి ఆశీస్సులు ఈ ప్రసాదం ద్వారా లభించాలని, పంచటం పెద్దల నుంచి ఆచారంగా వస్తోంది.

ఇంతటి ఆధ్యాత్మిక వైశిష్ట్యం ఉన్న తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో నాణ్యతతో పాటు పవిత్రత మరింత కీలకం. అలాంటి పవిత్రతకు భంగం కలిగించే చిన్నపాటి దోషమైన క్షమార్హం కాదు. ఈ నేపథ్యంలో నిజా నిజాలను నిగ్గు తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రికి సూచించాను. ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రిని కోరాను. అందుకు ఆయన సమ్మతించారని తెలిపారు.







# మీరు ఏ పార్టీ వారైనా సరే.. మీకేం కావాలో చెప్పండి..

● నాకు ఇవే చివరి ఎన్నికలు
● ఇకపై పోటీ చేయను
● ఓపిక ఉన్నంత వరకు మీ రుణం తీర్చుకుంటా..
● స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**అనకాపల్లి, మహానాడు:** మీరు ఏ పార్టీకి చెందిన వారు అయినా... నేను మనసులో పెట్టుకోను. మీకేం కావాలో అందరూ కలిసి చెప్పండి... వెంటనే మంజూరు చేస్తానని స్పీకర్ అయ్యన్న పాత్రుడు హామీ ఇచ్చారు.

ఈ మేరకు ఆయన ఆదివారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మీ అందరి ఆశీర్వాదంతోనే నేను ఈ రోజు సభాపతిగా ఉన్నాను. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి వంద రోజులు పూర్తయ్యాయని తెలిపారు. ఆయన గత ప్రభుత్వాన్ని విమ ర్శిస్తూ, అప్పుల సమస్యను ప్రస్తావించారు.

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వేల కోట్లు అప్పులు తీర్చుకుంటూ, ఎవరూ చేయలేని పథకాలను అమలు చేశారని వివరించారు.

అదనంగా, మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి ఉద్యోగాలు కల్పించారని, 65 లక్షల మందికి పింఛన్లు పెంచిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. రైతులు అమ్మిన ధాన్యం బకాయిలకు రూ. 1,674 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. చెర్లోపాలెం గ్రామానికి రూ.10 లక్ష లతో రెండు సిమెంట్ రోడ్లు, రూ. 6.18 కోట్లతో ఊరంతా డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్టు ప్రకటించారు.

ఇవే తన చివరి ఎన్నికలు అని, ఇకపై పోటీ చేయనని, తనకు ఓపిక ఉన్నంత వరకు ప్రజల రుణం తీర్చు కుంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు స్పీకర్‌కు గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు.. ఈ సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్‌ను స్పీకర్ గోడకు అతికించారు. శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం స్టాల్స్‌ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం, అనకాపల్లి జిల్లా పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు కరక సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లోకవరపు కుల్లయ్య నాయుడు(బాబులు), నాతవరం మండలం టీడీపీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, జనసేన ఇంచార్జీ సూర్యచంద్ర, ఇతర ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిత్య ఇన్ ఫ్రా అపార్టుమెంట్స్ ఎన్‌వోసీ రద్దు


● రైల్వే శాఖ నిర్ణయం
● పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ వెల్లడి



**గుంటూరు, మహానాడు:** ఆదిత్య ఇన్ ఫ్రా అపార్టుమెంట్స్ ఎన్.ఓ.సి.ని రైల్వే శాఖ రద్దు చేసిందని పొన్నూరు శాసన సభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆదివారం మీడియాతో ఏమన్నారంటే... అదే రైల్వే ఎన్‌వోసీని తనకు అన్వయించుకుని గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్ నిర్మాణం చేస్తున్నారు. నియమ, నిబంధనలు ఉల్లంఘించటం వలనే రైల్వే వారు ఎన్‌వోసీని రద్దు చేశారు. అయినప్పటికీ కార్పొరేషన్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు. రైల్వే శాఖ వారు ఇచ్చిన ఎన్‌వోసీ క్యాన్సిల్ ని చేస్తూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారికి కూడా పంపించిన మాట వాస్తవం కాదా?

రైల్వే శాఖ 2023 మే 25న ఎన్‌వోసీ క్యాన్సిలేషన్ కాపీ పంపితే కార్పొరేషన్ వారు ఆనాటి నుంచి నిర్మాణాలను నిలుపు దల చేయకుండా ఎందుకు కొనసాగిస్తున్నారు? సంవత్సరం క్రితం రైల్వే శాఖ వారి ఎన్‌వోసీ రద్దు ఉత్తర్వులను కార్పొరేషన్ అధికారులు దాచి ఉంచడానికి గల కారణం ఏమిటి ? కార్పొరేషన్ అధికారులు వైలేషన్స్ ఉండే జూలై నెలలో స్టాప్ వర్క్ ఆర్డర్స్ వేసినట్టు తెలిపారు. ఆ స్టాప్ వర్క్ ఆర్డర్స్ ఎందుకు బహిర్గతం చేయలేదు. స్టాప్ వర్క్ ఆర్డర్స్ ఉన్నా కూడా బజరంగ్ అర్బన్ ఇన్ ఫ్రా టెక్ వారు వర్క్ చేయటం వలనే పక్కనే ఉన్న నిర్మాణాలు దెబ్బతిన్నవి.

పక్క ఉన్న నిర్మాణాలు దెబ్బతినుటకు కారకులైన వారిపై చర్యలు తీసుకొని వారి లైసెన్సులు ఎందుకు నిలుపుదల చేయలేదు.



No.GNT/W.277/LAND/NOC/2015/ADITYA Dt.25/05/2023

THE COMMISSIONER
GUNTUR MUNICIPAL CORPORATION
GUNTUR

SUB: Cancellation of NOC Issued to Aditya infra pvt Ltd(now taken over by Bhjarang Urban Infra Pvt Ltd )in 2015 at KM 2/5-6 between GNT-NLPD Stations.

REF: 1) DRM (Works) ltr No.GNT/W.277/NOC/Land dt.10.11.2015.
2) Approved DRG No.GNT-D/NOC/102/2015.
3) SSE/PWAY/GNT ltr No.SCR/SSE/P.Way/GNT/Land corr Dt.22.05.2023.

In connection with above subject and References, Aditya Infra Pvt Ltd had previously obtained an NOC in 2015 (vide Ref No. 1) to construct a G+4 Apartment building. This NOC was duly approved by the CGE/SC, and the corresponding drawings were issued under Ref No. 2. It has come to our knowledge, as per references (3), that Bhajarang Urban Pvt Ltd is currently engaged in the construction of a G+15 Apartment building, under the name of Green Grace Apartments, without obtaining the necessary No Objection Certificate (NOC) for a G+15 structure from the Railway authorities. However, the ongoing construction by Bhajarang Urban Pvt Ltd exceeds the approved height and violates the setback requirements outlined in the approved drawings.

Specifically, the main building's current height is approximately 13 meters, significantly higher than the approved height of 4 floors (G+4). Additionally, the cellar of the building is located dangerously close to the railway boundary, deviating from the approved plan, which stipulated a distance of 24.38 meters from the railway boundary.

Considering these deviations from the approved plans, it is evident that Bhajarang Urban Pvt Ltd has violated the terms of the NOC issued by the Railway authorities. Consequently, their construction activities should be deemed unauthorized, and immediate action must be taken to rectify the situation.

Since they have deviated the plan, the approval of NOC from Railway is deemed to be cancelled.

So necessary action to be taken at your end.

బజరంగ్ అర్బన్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారితో కుమ్మక్కైన కార్పొరేషన్ అధికారులు ఎవరు? కార్పొరేషన్ వారికి రైల్వే శాఖ వారు పంపిన ఎన్‌వోసీ కాపీని మాయం చేసి వారికి సహకరించిన వారు ఎవరు? 35 ఏళ్ళ అనుభవం ఉన్న అంబటి మురళికి చట్టబద్ధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా తమ కంపెనీ పేరు మీద అవసరం ఉన్నా లేదని ఏలా భావిస్తారు. ఆదిత్య ఇన్ ఫ్రా కంపెనీ వారు ప్రారంభ దశలో దాఖలు పరిచిన ప్లాన్, కన్స్ట్రక్షన్, స్ట్రక్చర్ లలో, బజరంగ్ ఇన్ఫ్రా పేరు మీద కడుతున్న దానికి తేడా లేదా?

ఆన్లైన్లో ఇతరుల పేరు పై ఎన్‌వోసీ ఉన్న మాట వాస్తవమే కాదా? ఆన్లైన్లో తప్పుడు ధ్రువపత్రాలు దాఖలు చేసి మీ పేరు మీద అక్రమ బదిలీ చేశారు. అక్రమంగా మీ పేరు మీదకు బదిలీ చేసుకోవడానికి సహకరించిన సంబంధిత అధికారులపై చర్యలకు సంబంధిత శాఖలను కోరడం జరుగుతుంది. ఇటీవల కాలంలో కార్పొరేషన్ అధికారులు విడుదల చేసిన గ్రౌండ్ ఇన్ స్పెక్షన్ రిపోర్టులో కూడా రైల్వే శాఖ వారు యన్.ఓ.సి రద్దు గురించి తెలపక పోవటంలో అంతర్యం ఏమిటి ? బజరంగ్ వారు కార్పొరేషన్ అధికారులతో కుమ్మకైనట్టు స్పష్టమవు తున్నది. రైల్వే శాఖ వారు ఎన్‌వోసీ క్యాన్సిల్ అయినప్పటికీ కన్స్ట్రక్షన్ ను కొనసాగించడానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.




# వకుళా మాతా మన్నించు తల్లీ...

● బీజేపీ నాయకులు టెంకాయలు కొట్టి వేడుకోలు

**చంద్రగిరి, మహానాడు:** ఇక్కడి బైపాస్ రోడ్డులోని పేరూరు వద్దగల వకుళా మాత ఆలయం వద్ద భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, నవీన్ కుమార్ రెడ్డి, పురుషోత్తం నాయుడు, విష్ణువర్ధన్ రెడ్డి, నరేష్ కుమార్ నాయుడు, జీఎస్ ప్రేమ్, చిన్నా, రమేష్, ప్రసన్న, మహేష్ లతో పాటు స్థానిక నాయకులు భక్తులతో కలిసి టెంకాయలు కొట్టి శ్రీవారి లడ్డుని అపవిత్రం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అమ్మ వారిని వేడుకున్నారు.

ఈ సందర్భంగా రమేష్ నాయుడు, నవీన్ కుమార్ రెడ్డి, పురుషోత్తం నాయుడులు మాట్లాడుతూ... తిరుమల శ్రీవారికి తల్లిగా కొండపైన ఆలయంలో ఉన్న వకుళా మాత ప్రతినిత్యం "అన్న ప్రసాదాల పోటు" సంరక్షకురాలుగా శ్రీ వెంకటేశ్వర స్వామికి తయారు చేసే నైవేద్యాలను అన్నప్రసాదాలను నిరంతరం పర్యవేక్షిస్తుందని చరిత్ర చెబుతుందన్నారు. అలాంటి అమ్మవారి కళ్ళు కప్పి అపవిత్రమైన నెయ్యి ను వినియోగించి స్వామివారికి నైవేద్యంగా శ్రీవారి భక్తులకు ప్రసాదంగా అందించిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని వేడుకొంటున్నామని తెలిపారు.

వైసీపీ పాలనలో కమిషన్లకు కక్కుర్తి పడి కోట్లాది మంది భక్తుల మనోభావాలను ఆలయ పవిత్రతను భ్రష్టు పట్టించిన దుర్మార్గులను వదిలే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం సైతం తిరుమలలో జరిగిన అపవిత్రంపై అందుకు బాధ్యులైన వారిపై త్వరలో కఠిన చర్యలు తీసుకోబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని సైతం తిరుమలలో జరిగిన అపవిత్రతపై ఆవేదన వ్యక్తం చేశారని దోషులను శిక్షించేందుకు త్వరలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వబోతున్నదన్నారు.

దుర్మార్గపు అవినీతి అధికారులు, పాలక మండలి చైర్మన్‌లు శ్రీ వెంకటేశ్వర స్వామికి శ్రీకృష్ణ దేవరాయల కాలంనాటి నుంచి నేటి వరకు ఎంతో మంది దాతలు రాజులు మహంతులు ఇచ్చిన కానుకలు వజ్ర వైడూర్యాలతో పాటు కోట్లాది రూపాయల బ్యాంకు డిపాజిట్లను కూడా మాయం చేశారా? అన్న అను మానాలు భక్తులలో కలుగుతున్నాయన్నారు.

తిరుమల శ్రీవారికి వెలకట్టలేని నగలు, బ్యాంకు లోని వేలకోట్ల డిపాజిట్లపై దుర్మార్గులు కన్నేశారా, స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకున్నారా? అనే పలు అనుమానాలు కోట్లాది మంది భక్తులకు కలుగుతు న్నాయని వెంటనే(సీఏజీ) సెంట్రల్ ఆడిట్ జనరల్ ద్వారా సమగ్రమైన దర్యాప్తునకు ఆదేశించేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. వకుళా మాతా మన్నించు తల్లీ... తిరుమల పవిత్రతను అపవిత్రం చేసిన దుర్మార్గులను శిక్షించాలి. తిరుమల ఆలయ పవిత్రతను కాపాడాలి అంటూ నినాదాలు చేసి పాపపరిహారార్థం టెంకాయలు కొట్టి అమ్మవారిని వేడుకున్నారు.


● నేడు మెత్తగా, నాణ్యంగా, పవిత్రంగా ఉంది
● జగన్ 'ప్రసాద' దోషం ఎలా పోతుందో పండితులు చెప్పాలి
● టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్

# వైసీపీ లడ్డు ఒక క్రికెట్ బాల్!

**విజయవాడ, మహానాడు:** ఆగమ శాస్త్రాన్ని ఆపోశన పట్టిన పండితులు జంతు కొవ్వు కలిపిన నెయ్యితో చేసిన లడ్డూ దోషం ఎలా పోతుందో వివరించాలని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాం ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన ఏమన్నారంటే... జగన్ ప్రభుత్వంలోని వ్యవస్థలన్నింటిని సర్వనాశనం చేశారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని కూడా వదలలేదు. ఆగస్టు 3, 2023లోనే మేం తిరుపతి లడ్డూల నాణ్యత గురించి మాట్లాడాం. తిరుపతి లడ్డూలో నాణ్యత లేదని, సరైన నెయ్యి వాడటం లేదని, సరైన పదార్థాలు లడ్డూలో ఉండటం లేదని, లడ్డూలో నెయ్యి వాసన లేదని, లడ్డూ రుచికరంగా లేదు అని ఇదే వేదికపై సమావేశం ఏర్పాటు చేసి చెప్పాం.

భక్తుల మనోభావాలు తెబ్బతినకుండా చూడాలని కోరాం. వైసీపీ ప్రభుత్వం రకరకాల కంపెనీల నుంచి ఆవునెయ్యిని కొనుగోలు చేసింది. నెయ్యి సరఫరాలో కూడా రివర్స్ టెండరింగ్ పాలసీని అవలంబించారు. టీడీపీ హయాంలో తయారు చేసిన లడ్డూలో జీడిపప్పు, బాదమ్, కిస్ మిస్ లు ఎక్కువగా ఉండేవి. జగన్ హయాంలో అవి కనపడేవి కాదు. ప్రస్తుత టీడీపీ హయాంలో నేడు తయారవుతున్న లడ్డూల్లో పెద్ద పెద్ద జీడిపప్పు, బాదమ్, కిస్ మిస్ ఉంటోంది. గత ప్రెస్ మీట్ లో జీడిపప్పు కానరాని దృశ్యాలను చూపాను, నేటి లడ్డూలో ఐదారు జీడిపప్పులు, కిస్ మిస్ లు, ఇలాయిచీ కలిగి ఉండడం చూపాను. ప్రస్తుతం నాణ్యమైన లడ్డూ తయారవుతోంది. పైగా మెత్తగా ఉంటోంది. లడ్డూని ముట్టుకోగానే చేతికి నెయ్యి తగులుతుంది... పవిత్రంగా ఉంటోంది. వైసీపీ హయాంలో లడ్డూ డ్రై గా ఉండేది. ఒక క్రికెట్ బంతిలా... ప్రస్తుతం పట్టుకుంటేనే మెత్తగా పిప్పిలా ఉంటోందని అన్నారు.

తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళినవారు



ఇంటికొచ్చేదాక నాన్ వెజ్ తినరు. కాని వైసీపీ హయాంలో తిరుపతి లడ్డూ తినిపించి నాన్ వెజ్ తినేలా చేశారు. పవిత్రంగా భావించే తిరుపతి లడ్డూను అపవిత్రం చేశారు. ఇదంతా ఖర్మగా భావించాలి. గత ఐదేళ్లలో హిందువుల మనోభావాలు తెబ్బతిన్నాయి. తిరుపతి లడ్డూలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు పదార్థాలు కలుస్తున్నాయని చంద్రబాబు చెప్పినప్పుడు విని బాధపడ్డాను. ఇలాంటి సొసైటీలోనా మనం బతుకుతున్నది అని ఫీల్ అయ్యాను. ఇకనైనా జాగ్రత్తపడాలని నిర్ణయించుకున్నాను.

బ్రాహ్మణులు నాన్ వెజ్ తినరని అందరికీ తెలుసు. జంతు కొవ్వు కలిపిన నెయ్యితో తయారైన లడ్లను తిన్నా మని తెలిస్తే... పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

తిరుపతిని ప్రక్షాళన చేయాలి. తెలియక తప్పు చేస్తే ఏ విధంగా ఆ తప్పును సరి చేసుకోవచ్చో ఆగమ సాస్త్రం తెలిసినవారిని అడుగాలి. నాన్ వెజ్ తిననివారు తెలియక తినేస్తే ఏం చేయాలో తెలుసుకొని సరిదిద్దుకోవాలి. ఆగమ శాస్త్రం తెలిసిన వారు ఏ విధంగా ఈ దోషం వదలుతుందో ప్రెస్ రిలీజ్ చేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి లడ్డూను రాజకీయాలకు వాడుకుంటున్నారని జగన్ చెప్పడం హాస్యాస్పదం. అలిపిరిలో చంద్రబాబు పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నప్పుడు తిరుపతి వెంకటే శ్వర స్వామి నాకు మరో జన్మ ఇచ్చారని చెప్పారు. ఆయన ఎప్పుడూ టీటీడీని రాజకీయాలకు వాడలేదు. అటువంటి ఆలోచన జగన్ కే ఉంది.

టీటీడీని లాబియింగ్ చేసి వాడుకున్నది వైసీపీ ప్రభుత్వమే. జగన్ ఐదేళ్లలో ఒక్కసారైనా భార్య సమేతంగా టీటీడీకి వెళ్లారా? వెంకటేశ్వర స్వామినే ఇంటికి తెప్పించుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ప్రధాన మంత్రికి లెటర్ రాస్తానంటున్నారు. ఏమని రాస్తారు? చంద్రబాబుకు అక్షింతలు వేయాలంటున్నారు. చంద్రబాబుకు కాదు మీకు పడతాయి. జగన్ చేసిన తప్పులను ప్రజలు గమనించే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారు. జగన్ చేసిన తప్పులు అన్ని బయటికి రావాలి. అవన్నీ ప్రజలకు తెలియాలి.

తిరుమలలో జరిగిన అక్రమాలపై విచారణ జరగాలి. ప్రసాదాల పదార్థాల నాణ్యత లోపం జరిగింది. సింహాచలంలో నాణ్యమైన నెయ్యి వాడడంలేదని తెలిసింది. దీనిపై కూడా చర్యలు తీసుకోవాలి. తిరుమలకు సమీపంలో ఉన్న పది ఎకరాల స్థలాన్ని తిరుమలలో విలీనం చేయదలచు కుంటే దానికి వైసీపీ నాయకులు అడ్డు తగిలారు. అందుకు జనసేన, బీజేపీ కూడా పోరాడింది. దీన్ని బాంబే వారికి కట్టబెట్టాలని వైసీపీ ప్రభుత్వం ప్రయత్నించింది. వీటిపై కూడా విచారణ చేయాలి.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇటువంటి తప్పులు అనేకం చేశారు. వారిని వదలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలి. భక్తుల మనోభావాలకు భంగం కలగకుండా ముఖ్యమంత్రి చూస్తారనే నమ్మకం ప్రతి ఒక్కరిలో వుంది. భ్రష్టు పట్టించిన వ్యవస్థలను బాగు చేసే పనిలో చంద్రబాబు ఉన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారు.

# వైసీపీకి విధ్వంసం ఒక్కటే తెలుసు!

◆ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శ

**సత్తెనపల్లి, మహానాడు:** ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా, 100 రోజుల పరిపాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడానికి పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి పట్టణం 2వ వార్డులో ఆదివారం జరిగిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే... విధ్వంసం తప్ప నిర్మాణం తెలియని, గత 5 ఏళ్ళ జగన్ రెడ్డి పాలనలో, అటు రాజధాని, ఇటు పోలవరం, రెండు రివర్స్ అయ్యాయి. పనులు ముందుకు వెళ్ళాల్సింది పోయి, రివర్స్‌లో దిగజారాయి. ఇప్పటికే పోలవరం ప్రాజెక్ట్ పనులు లైన్ లో పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇప్పుడు రాజధాని పై ఫోకస్ పెట్టారు. గత 5 ఏళ్ళలో రాజధాని ప్రాంతంలో ఏ పనులు చేయక పోవటంతో, రాజధాని ప్రాంతం మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయింది.

గత ప్రభుత్వంలో పింఛన్లను అర్హతను బట్టి ఇవ్వకుండా రాజకీయంగా చూసి ఇచ్చారు. ఇప్పుడు అలా ఉండదు. అసలైన అర్హులకు పింఛన్ దక్కే విధంగా గ్రామసభలు పెట్టి న్యాయం చేస్తాం. ఇచ్చిన హామీ మేరకు తొలి నెలలో రూ.7 వేలు పింఛన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణీ చేశారు.



దీపావళికి దీపం పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఇవ్వబోతున్నారు. సీఎం చంద్రబాబు నీతివంతమైన పరిపాలన చేస్తున్నారు. అందుకే ఇది మంచి ప్రభుత్వమని ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని కొనియాడుతున్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లోని అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లడ్డు కల్తీ..
# జగన్ ఇల్లు ముట్టడి!

◆ శ్రీవారి దేవాలయం వద్ద జగన్ 108 ప్రదక్షిణాలు చేయాలి
◆ మోకాళ్లపై కూర్చొని లెంపలు వేసుకోవాలి
◆ హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్
◆ మాజీ సీఎం వైఖరితో క్షోభకు గురైన కోట్లాది మంది హిందువులు
◆ ఆ పాపం పండే ఎన్నికల్లో అపజయం
◆ ఇంటి ముందు ఆయన దిష్టిబొమ్మ దగ్ధం
◆ ఆందోళనను అడ్డుకున్న పోలీసులు
◆ బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంశీ కృష్ణ నాయకత్వం
◆ బీజేపీ నేతలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలింపు
◆ టీడీపీ, జనసేన నేతల సంఘీభావం



**తాడేపల్లి, మహానాడు:** లడ్డు కల్తీ వ్యవహారంపై శ్రీవారి భక్తులు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, ఇతర వైసీపీ నేతలకు శాపనార్థలు పెడు తున్నారు. తాజాగా భారతీయ జనతా పార్టీ(బీజేపీ) యువమోర్చా నేతలు ఆందోళనకు దిగారు. తాడేపల్లిలోని జగన్ ఇల్లు ముట్టడికి ఆదివారం ప్రయత్నించారు. ఆందోళనకారు లను పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమానికి

యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీకృష్ణ నాయకత్వం వహించారు. ఆందోళనలో పాల్గొన్న ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదాన్ని ఏ విధంగా అయితే అపవిత్రం చేశారో రాష్ట్రంలోని అన్ని దేవాలయాలలోని ప్రసాదాన్ని కూడా ఇదే విధంగా అపవిత్రం చేసినట్టుగా అనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

అన్ని దేవాలయాల్లోని ప్రసాదాన్ని తక్షణమే ఫుడ్ సేఫ్టీ కంట్రోల్ వారికి పంపి నివేదిక తీసుకోవాలని డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాల్లో హిందువులు కాకుండా అన్యమతస్తులు ఉంటం వల్లే ఇటువంటి దుర్మార్గాలు జరుగుతున్నాయని అటువంటి అన్యమతస్తులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని కోరారు. దేవాదాయ శాఖను ప్రక్షాళన చేయాలని, అలాగే తిరుమలలోని లడ్డు ప్రసాదానికి కేటాయించిన నెయ్యి ట్యాంకర్లను ఎవరైతే అధికారులు పరిశీలిస్తారో వారందరి జాబితా సేకరించి తక్షణమే వారందరిని భర్తరఫ్ చేయాలని నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మంగళగిరి అసెంబ్లీ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్, యువమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవనీత్ కృష్ణారెడ్డి, యువమోర్చా గుంటూరు, విజయవాడ, బాపట్ల, కాకినాడ జిల్లా అధ్యక్షులు మైల హరికృష్ణ, నరసరాజు, మణికుమార్, పాపారావు యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవన్ ప్రసాద్, శివ యువ మోర్చా కోస్తాంధ్రజోన్ ఇన్‌చార్జి అశోక్ రెడ్డి, యువ మోర్చా ఐటీ సెల్ స్టేట్ కన్వీనర్ జీవీ రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కోశాధికారి కృష్ణ చైతన్య, యువమోర్చా సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ రవి మణికాంత్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

7

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||సోమవారం 23, సెప్టెంబర్ 2024||

# మెడికోల గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

- అధికారులకు సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశం

ఏలూరు,మహానాడు:
అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా మారేడుమిల్లిలో విహారయాత్రకు వెళ్లిన ఏలూరు ఆశ్రమ వైద్య కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థుల గల్లంతుపై సమాచార పౌర సంబందాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి పార్థసారథి అల్లూరి జిల్లా అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా ముసునూరు మండలంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో పర్యటిస్తున్న మంత్రి పార్థసారథికి విద్యార్థుల గల్లంతు విషయం తెలిసిన వెంటనే ఏలూరు, అల్లూరి జిల్లా కలెక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

బాధితులకు మెరుగైన వైద్య సేవలందించాలని, గల్లంతైన విద్యార్థుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



## బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు

# తోట చంద్రశేఖర్‌పై కేసు

- ఆదిత్య కన్‌స్ట్రక్షన్స్ నుంచి రూ.28 కోట్లు రావాలి
- సాయి తిరుమల కన్‌స్ట్రక్షన్స్ అధినేత తిరుమలరావు ఫిర్యాదు
- డబ్బులు అడిగితే బౌన్సర్లతో దాడి చేయిస్తున్నారని ఆరోపణ
- చంద్రశేఖర్ సహా పలువురిపై కేసులు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు



విజయవాడ, మహానాడు:
ఆంధ్రప్రదేశ్ బీఆర్ఎస్ చీఫ్, ఆదిత్య కన్‌స్ట్రక్షన్స్ చైర్మన్ తోట చంద్రశేఖర్, ఆ సంస్థ ప్రతినిధులపై హైదరాబాద్ సెంట్రల్ క్రైం స్టేషన్‌లో కేసు నమోదైంది. తన కంపెనీకి ఇవ్వాల్సిన రూ. 28 కోట్లు ఇవ్వకుండా చంద్రశేఖర్ మోసం చేశారంటూ సాయి తిరుమల కన్‌స్ట్రక్షన్స్ ఎండీ వాకాడ తిరుమలరావు ఈ ఏడాది ఏప్రిల్ 27న సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఐదు నెలల తర్వాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

తమ 220 ప్లాట్లను అభివృద్ధి చేసేందుకు మార్చి 2021లో 'సాయి తిరుమల' అనుబంధ సంస్థ ఎస్‌ఎస్టీతో ఆదిత్య సంస్థ ఒప్పందం కుదుర్చుకుని వర్క్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో రూ. 50 కోట్లు పెట్టుబడి పెట్టి 90 శాతం పనులు పూర్తిచేసి తిరిగి ఆదిత్య కన్ స్ట్రక్షన్స్‌కు అప్పగించింది. ఆ ప్లాట్లను ఆదిత్య విక్రయించినప్పటికీ తమకు మాత్రం డబ్బు చెల్లించలేదని, అడిగితే బెదిరిస్తున్నారని తిరుమలరావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అడిగేందుకు వెళ్ళిన తమపై బౌన్సర్లను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. సాయి తిరుమల కన్‌స్ట్రక్షన్ నిర్వాహకులు శనివారం హైదరా బాద్‌లోని ఆదిత్య కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగినట్టు తెలిసింది. మరోవైపు, తిరుమలరావు ఫిర్యాదు మేరకు తోట చంద్రశేఖర్, తోట సత్యనారా యణ, తోట అనిరుధ్, తోట మణిబాబు, అజయ్, శివపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్న సీఎం

- ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

ఇబ్రహీంపట్నం, మహానాడు:
గత ప్రభుత్వ పాలనలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సీఎం చంద్రబాబు చక్కదిద్దుతున్నారన్నారని మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదివారం పాల్గొన్నారు. అక్కడి ప్రజల ఇళ్ళకు వెళ్ళి వారి ఇబ్బందులు, కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత గ్రామంలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద కూటమి ప్రభుత్వ వంద రోజుల పాలనపై పలువురి అభిప్రాయాలను విన్నారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమ కరపత్రాలు పంపిణీ చేసి, వందరోజుల ప్రగతి, సీఎం కష్టపడుతున్న వైనం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం వారి సమ్మతితో ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ వందరోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే మెగా డీఎస్సీతో నిరుద్యోగ యువతకు భరోసా కల్పించడమే కాకుండా రానున్న ఐదేళ్లలో ఇరవై లక్షల ఉద్యో గావకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.



ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్లు ప్రారంభించి రూ.5కే భోజనం అందిస్తున్నామన్నారు. వైసీపీ పాలనతో రాష్ట్రంలో అర్థిక పరిస్థితి, అయోమయంగా మారినా, ప్రకృతి విపత్తులతో విజయ వాడ అతలాకుతలమైనా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే అత్యధిక వృద్ధాప్య పింఛన్ రూ.4 వేలు అందజేయడంతో పాటు, ఒకటో తేదీనే అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ లాభం కలిగేలా ప్రజలతో ఇది మంచి ప్రభుత్వం అనిపించుకునేలా సీఎం గారు పాలన అందిస్తున్నారని వెల్లడించారు.

ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద వరద బాధితులను సీఎం స్వయంగా పరామర్శించారన్నారు. అలానే వరద బాధితులను సత్వరమే ఆదుకున్నారని అన్నారు. త్వరలోనే నష్టపరిహారం అందుతుందన్నారు. వరదల్లో మృతి చెందిన వారికి రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం ఇచ్చామని అన్నారు. బుడమేరు గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చివేశామన్నారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు(గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## అర్హు లందరికీ పారదర్శకంగా

# ప్రభుత్వ పథకాలు

- దీపావళి నుంచి మూడు సిలిండర్ల పథకం అమలు
- మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గం రూపురేఖలు మారుస్తాం
- రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి,మహానాడు:
పేదల సంక్షేమమే తమ కర్తవ్యంగా అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

ఆదివారం రాయచోటి మండల పరిధిలోని సిబ్యాల గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" ప్రజా దర్బార్ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..... గతంలో ఎవరు చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుంచి ఇది మంచి ప్రభుత్వం అని ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలలో భాగంగా వచ్చే దీపావళికి అర్హులైన ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి త్వరలో విధి విధానాలు రూపొందించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని త్వరలో కల్పించడం జరుగుతుందన్నారు.




రాప్తాడు నియోజకవర్గంలో 25కోట్ల నిధులతో మంజూరైన సీసీ రోడ్లకు భూమి పూజ చేసే కార్యక్రమాలలో భాగంగా ఈ మండలానికి 3.60కోట్లు మంజూరు కాగా, ఈ గ్రామానికి 58లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణానికి అధికారులు, నాయకులతో కలసి భూమిపూజ చేసిన పరిటాల సునీత

## లడ్డులో అపచారం నిజమైతే మేము రక్తం కక్కుకుని

# చావాలని స్వామిని వేడుతున్నా

- కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వైద్య నాథన్ కృష్ణ స్వామి కొనుగోలు కమిటీ సభ్యులుగా ఉన్నారు
- మీపాలనలో అతి తక్కువ ధరకు నెయ్యి సరఫరా ఎలా జరిగింది?
- మీ హయాంలో 14 సార్లు నెయ్యి ట్యాంకర్లు తిరిగి పంపించింది వాస్తవం కాదా?
- మీ పాలనలో సరఫరా చేసిన కంపెనీ నెయ్యి కంపెనీలే, మా హయాంలో సరఫరా చేస్తున్నది వాస్తవం కాదా?
- మైసూరు ఎన్.ఎఫ్.టి.ఆర్. ఐ రిపోర్ట్ ఎందుకు బయట పెట్టలేదు?
- ప్రధాని ఈ వివాదం లో జోక్యం చేసుకోవాలి
- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



తిరుపతి,మహానాడు:
లడ్డు ప్రసాదాలు విషయంలో స్వామి వారికి చంద్రబాబు కళంకితం అంట కదుతున్నారు. సాక్షాత్తు శ్రీవారిని పావుగా వాడుకునే ప్రయత్నం బలంగా చేస్తున్నారు

విజిలెన్స్ కమిటీ ద్వారా ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో, మూడు నెలలు తర్వాత ఆశించిన ఫలితాలు రాకపోయే సరికి కుట్ర చేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఈ అన్యాయాలు చూస్తూ ఊరుకోరు. నెయ్యి కు బదులుగా జంతువుల కొవ్వు వినియోగిస్తున్నారు అంటూ విషం చిమ్ముతున్నారు. నీ ఆరోపణలు నిరూపించడానికి సుప్రీం కోర్టు విచారణ జరపాలని కోరుతున్నాం. ప్రధాని ఈ వివాదం లో జోక్యం చేసుకోవాలి.

ఇది నిజం అయితే రక్తం కక్కుకుని చావాలి అని శ్రీ వేంకటేశ్వర స్వామిని కోరుతున్నాం. స్వామివారే సరైన శిక్ష చంద్రబాబు కు విధిస్తారు.మీరు బెదిరించిన తర్వాత పంది కొవ్వు, చేప నూనె ఉన్నాయని ఈవో చెప్తున్నారు. చంద్రబాబు పాలనలో అధికారంలోకి వచ్చిన తర్వాత, వాడని నెయ్యి వాడారు అని అబద్ధాలు చెబుతున్నారు.

మీ పాలనలో ఆరు నెలలే నందిని డైరీ వాడారు అనే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. అతి తక్కువ ధరకు నెయ్యి సరఫరా మీపాలనలో ఎలా జరిగింది? నిజం కాదా? మీ హయాంలో 14 సార్లు నెయ్యి ట్యాంకర్లు తిరిగి పంపించింది వాస్తవం కాదా? టీడీపీ పాలనలో అప్పటి టిటిడి హెల్త్ ఆఫీసర్ శర్మిష్ఠ, నెయ్యి నాణ్యత లేని ట్యాంకర్లు వెనక్కి పంపిస్తామని, తిరుమల ల్యాబ్ లో మూడు టెస్టులు నిర్వహిస్తాం అని చెప్పలేదా? మీ పాలనలో సరఫరా చేసిన కంపెనీ నెయ్యి కంపెనీలే, మా హయాంలో సరఫరా చేస్తున్నది వాస్తవం కాదా?మైసూరు ఎన్.ఎఫ్.టి.ఆర్.ఐ. రిపోర్ట్ ఎందుకు బయట పెట్టలేదు?

టిటిడి పార్టీ కార్యాలయంకు ఎందుకు రిపోర్ట్ వెళ్ళింది? నెయ్యి కొనుగోలుకు నిపుణులు కమిటీతో పాటు, పాలక మండలి సభ్యులు కూడా ఉంటారు. ఇప్పుడు టిడిపిలో మంత్రి గా ఉన్న కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వైద్య నాథన్ కృష్ణ స్వామి పాలక మండలి సభ్యులుగా, నాటి కొనుగోలు కమిటీ సభ్యులుగా ఉన్నారు. దీనిపై నిజం నిగ్గు తేల్చండి.

ఏ విచారణకు అయినా మేము సిద్ధం. మా పాలనలో ఏవిధమైన ఆరోపణలు విచారణకు మేము సిద్ధం. ఎస్వీబీసీ ఛానెల్, స్వామి వారిని దళిత వాడలకు దళిత గోవిందం పేరుతో గొప్ప కార్యక్రమం, వేద విశ్వ విద్యా లయం, రెండు లక్షలు వేద విద్యార్థులు పేరుతో డిపాజిట్, మత్స్య గోవిందం, గిరిజన గోవిందం దళిత, బలహీన వర్గాల పెళ్ళిళ్ళు, 36వేల పేద జంటలకు కల్యాణోత్సవం పేరుతో బంగారు తాళి బొట్లు ఇచ్చింది మా పాలనలోనే. అన్నమయ్య ఉత్సవాలు నిర్వహించింది మేమే. 75 మంది వేద పండితులుతో విద్వత్ సదస్సు, చిన్న పిల్లలకు దైవ భక్తి పెంచేందుకు గోవిందా కోటి, రామ కోటి పెట్టి స్వామి దర్శనం నిర్వహించినది మేమే. కానీ , మీపాలనలో తిరుమలలో మద్రాస్ నల్లి స్టోర్ కు చెందిన గెస్ట్ హౌస్ లో వ్యభిచారం గెస్ట్ హౌస్ నిర్వహించారు.

స్వచ్ఛమైన ఆవు నెయ్యితో, నవనీత సేవ ప్రారంభించింది జగన్ మోహన్ రెడ్డి పాలనలోనే. వెయ్యికి పైగా నాటు ఆవులతో స్వచ్ఛమైన 60 కిలోల నెయ్యి, నవనీతం సేవ శ్రీకారం చుట్టాము. చంద్రబాబు నీకు పాప పరిహారం తప్పదు. మేము తప్పు చేస్తే రక్తం కక్కుకుని చావాలని స్వామిని కోరుతున్నా. మీ ప్రభుత్వం సి.బి.ఐ విచారణ చేపట్టాలని కోరుతున్నాం. తిరుమల కొండపై ఎప్పటి నుంచో ల్యాబ్ ఉంది. చంద్రబాబు నాయుడు అనుకూలమైన రిపోర్ట్ లు వచ్చే ల్యాబ్ లు తిరుమల కొండపై లేదు అని ఈవో చెప్తున్నారు. చంద్రబాబు చేసిన ఆరోపణలు ప్రాయశ్చిత్తం చేసుకోవడానికి ఆలయ శుద్ధి అంటున్నాడు. ముఖ్య మంత్రి ఆలయ శుద్ధి గురించి ఎలా చెబుతారు? ఆగమ పండితులు చెప్పాల్సిన అంశం ఇది.

తిరుమలలో శ్రీ వైష్ణవులు చేతిలో లడ్డూలు తయారు చేస్తారు, ఏమాత్రం తప్పిదం జరిగిన ఉపేక్షించరు. శ్యామల రావు చంద్రబాబు ఉద్యోగి. టిటిడి ఈవో గా పనిచేయడం లేదు.శ్రీవారి ఆలయ ప్రతిష్ఠ దిగదార్చే విధంగా ఎవరు మాట్లాడినా ఖండించాలి.ఏ పార్టీకి సంబంధించిన అంశం కాదు, చంద్రబాబు చేతిలో మీడియా ఉంది. మేము బలహీనంగా ఉన్నాము. మా వార్తలకు ప్రాధాన్యత ఇవ్వండి.





# మంత్రి పార్థసారథి, ప్రశాంతి తప్పు చేశారా లేదా.. చెప్పాలి

- అప్పుడు వాళ్లూ టీటీడీలో బోర్డు సభ్యులే కదా?
- నెయ్యిలో తాము తప్పు చేశామని వారిని చెప్పమనండి
- లడ్డూ రుచిలో తేడా ఉంటే ఆ రోజే మోదీ, సీజేఐలు, చంద్రబాబు కంప్లైంట్ ఇవ్వాలి కదా?
- బీజేపీ నాయకులు సైతం గత పాలక మండలిలో ఉన్నారు
- అప్పుడు ఎందుకు కంప్లైంట్ చేయలేదు?
- తప్పుచేసినవారు ప్రాయశ్చిత్తం చేస్తారు
- మాజీ మంత్రి ఆర్కే రోజా

విజయవాడ, మహానాడు:
టీటీడీ స్వయం ప్రతిపత్తి సంస్థ. సీఎంకు ఎలాంటి సంబంధం ఉండదు. ఈఓ నియామకం మాత్రమే సీఎం చూస్తారు. మిగిలిన విషయాల్లో సంబంధం ఉండదని



మంత్రి లోకేష్ అంటున్నారు. జగన్ అని మల్ ఫ్యాట్ మిక్స్ చేయించినట్లుగా చంద్రబాబు సృష్టి స్తున్నారు. ఇద్దరి మాటల్లో ఎవరిది నిజం? ఎవరిది అబద్ధం? చంద్రబాబు ఆరోపణలు సమంజసం కాదు. ఈఓ శ్యామల రావు బాధ్యతలు తీసుకున్న వెంటనే స్వచ్ఛమైన నెయ్యిని వాడుతున్నట్లు తెలిపారు.

జూలై 23 న వెజిటబుల్ ఆయిల్ మిక్స్ చేశారు. అందుకే నెయ్యిని వెనక్కి పంపాం అంటూ ఈవో స్టేట్మెంట్ ఇచ్చారు. రెండు నెలల అనంతరం, సీఎం స్టేట్మెంట్ ఇవ్వడం వెనుక ఆంతర్యం ఏంటి? టీడీపీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టి నింద వేశారు. మళ్లీ శ్యామలరావు పై ఒత్తిడి తెచ్చి ప్రెస్ మీట్ పెట్టించారు.

మీ ప్రభుత్వంలో బయటపడిన అంశం కాబట్టి, బాధ్యులు ఎవరు? సీఎం చంద్రబాబునా? ఈవో శ్యామలరావా ? ప్రస్తుతం టీడీపీలో ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి, పార్థసారథి గత పాలకమండలిలో ఉన్నారు. తప్పు చేశారా లేదా? వాళ్లైనా చెప్పాలి!

జగన్ అధికారంలో ఉన్న సమయంలో పీఎం మోదీ, సీజేఐలు, చంద్రబాబు సైతం ఫ్యామిలీతో రావడం జరిగింది. లడ్డూ రుచిలో తేడా ఉంటే ఆ రోజే కంప్లైంట్ ఇవ్వాలి కదా? ఐదేళ్లలో ఏదో జరిగిందని నింద వేయడానికి కల్తీ నెయ్యి అంటూ ప్రచారం చేస్తున్నారు. బీజేపీ నాయకులు సైతం గత పాలక మండలిలో ఉన్నారు. అప్పుడు ఎందుకు కంప్లైంట్ చేయలేదు?

చంద్రబాబు 100 రోజుల పాలనలో జరిగిన అఘాయిత్యాలను కప్పి పుచ్చేందుకు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారు. వరదలు, మహిళలపై వరుసగా జరుగుతున్న దాడులు, వైసీపీ నాయకులపై దాడులు, ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయారు.

ఇన్ని తప్పులు చేసిన చంద్రబాబు ప్రజల దృష్టి మళ్లించే విధంగా లడ్డు వివాదాన్ని తెరపైకి తెచ్చారు. తన రాజకీయ లబ్ధి కోసం వెంకటేశ్వర స్వామిని సైతం చంద్రబాబు వదలడం లేదు. ప్రాయశ్చితం దీక్ష చేస్తానని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ప్రాయశ్చిత్తం ఎవరు చేస్తారు? తప్పు చేసినవారు చేస్తారు. అంటే ప్రభుత్వం లో ఉన్నాము. టిడిపి పాపంలో భాగం ఉంది కనుక, దీక్ష చేస్తున్నానని ఆయనే ఒప్పుకున్నారు.

# సిద్ధాంతాలే ముఖ్యంగా పనిచేసిన వ్యక్తి సీతారాం ఏచూరి

- తెలుగుజాతి, తెలుగు నేలకు ఆత్మబంధువు
- ఆయన జీవితం నేటితరం రాజకీయ నాయకులకు ఓ పాఠం
- సమాచార, పౌర సంబంధాలుబీ గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ,మహానాడు:
అధికారం కాదు.. సిద్ధాంతాలే ముఖ్యంగా పనిచేసిన వ్యక్తి సీతారాం ఏచూరి అని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలుబీ గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

ఆదివారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబీవీకే)లో సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హాజరై సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, అంబటి రాంబాబు, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సీతారాం ఏచూరి దశాబ్దాల పాటు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల వ్యాప్తికి చేసిన పోరాటం, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చేసిన కృషిని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు.

సంస్మరణ సభలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ దేశం ఓ గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని.. తాడిత, పీడిత ప్రజల బాగుకోసం సీతారాం ఏచూరి ఎంతో కృషిచేశారని పేర్కొన్నారు. ఆయనతో నేరుగా



అనుబంధం లేకపోయినా ఆయన గొప్పతనం గురించి చాలా విన్నానని తెలిపారు. ఇంతటి గొప్పవ్యక్తి అయిన సీతారాం ఏచూరి తెలుగువారు కావడం మనందరికీ గర్వకారణ మన్నారు. ఆయన ఎక్కడ ఉన్నప్పటికీ తెలుగుజాతి, తెలుగు నేలకు ఆత్మబంధువుగా ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధికి



కృషిచేశారన్నారు.

రాష్ట్ర విభజన అనివార్యమైన తర్వాత కూడా పార్లమెంటులో లేదా అవకాశం వచ్చిన ప్రతిచోటా తెలుగు రాష్ట్రాలకు అందాల్సిన వాటి గురించి తన గళాన్ని బలంగా వినిపించారన్నారు. సీతారాం ఏచూరి జీవితం ఈ తరం రాజకీయ నాయకులకు ఓ పాఠం కావాలని భావిస్తున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ |సోమవారం 23, సెప్టెంబర్ 2024||


## చావలిలో 'ఇది మంచి ప్రభుత్వం'

చావలి, మహానాడు:

వేమూరు నియోజకవర్గం వేమూరు మండలం చావలి గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు పాల్గొని, మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజల మన్ననలు పొందిందని చెప్పారు. వేమూరు నియోజకవర్గం చావలి గ్రామంలో ఆయన ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో జనసేన ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్యబాబు, మండల పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, జ్యోతుల పెదబాబు,



సూతి బూరయ్య,సింగలి దేవి సత్తిరాజు,కొల్లా శ్రీనివాస్. గంగిరెడ్డి మణికంఠ, తోటవెంకటేశ్వరరావు, బుద్ద బ్రదర్స్, జగటాపు సూరిబాబు, పలివేల శ్రీను, అధికారులు, ఎన్డీయే శ్రేణులు పాల్గొన్నారు.

## ఏచూరి స్ఫూర్తితో జమిలి ఎన్నికల వ్యతిరేక పోరాటం

- ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు
- సీతారాం ఏచూరి సంస్మరణ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

దేశ రాజకీయాల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని రగిలించి పేదల పక్షాన గళం విప్పిన సీతారాం ఏచూరి మరణం తీరని లోటు. ప్రజాస్వామిక వేదికలపై మన కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి. వారిని కలిసి మాట్లాడినప్పుడు కీర్తిశేషులు జైపాల్ రెడ్డి గుర్తొచ్చేవారు.

దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి సమకాలికుడుగా సీతారాం ఏచూరి ఉండేవారు. నమ్మిన సిద్ధాంతం కోసమే చివరి శ్వాస వరకు నిలబడిన వ్యక్తి సీతారాం ఏచూరి. ఆయన బ్రతికి ఉన్నంత కాలం పేదల కోసం పోరాడారు. మరణానంతరం కూడా





ఉపయోగపడాలన్న కుటుంబసభ్యుల నిర్ణయం ఎంతో గొప్పది.

యూపీఏ హయాంలో పేదలకు ఉపయోగపడే కీలక బిల్లులకు మద్దతు తెలపడంలో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. రాహుల్ గాంధీ ఆయన్ను మార్గనిర్దేశకుడిగా భావిస్తారు. జమిలి ఎన్నికల ముసుగులో దేశంలో ఆధిపత్యం చేలాయించాలన్న కుట్ర జరుగుతోంది.

జమిలి ఎన్నికల ముసుగులో దేశాన్ని కబాలించాలనుకుంటున్న ఇలాంటి కీలక సమయంలో, ఆయన లేకపోవడం దేశ రాజకీయాల్లో తీరని లోటు.

రాష్ట్రాల హక్కులను కాపాడాల్సిన ఇలాంటి సందర్భంలో ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు. మనకు దిక్సూచిలా ఉండాల్సిన సమయంలో, ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరం. సీతారాం ఏచూరి లాంటి వ్యక్తులు చాలా అరుదు.

విద్యార్థి దశ నుంచి దేశ క్రియాశీల రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఆయన స్ఫూర్తితో జమిలి ఎన్నికల వ్యతిరేక పోరాటంలో ముందుకు వెళ్లాలి. రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి మాట్లాడితే, ప్రధాని స్పందించకపోవడం వారి ఫాసిస్టు విధానాలకు నిదర్శనం. అలాంటి భాషా ప్రయోగం చేసిన వారిని నియంత్రించకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.

## తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్యతలు భేష్

- ప్రపంచ బ్యాంక్ ప్రతినిధి బృందం ●ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ

హైదరాబాద్,మహానాడు:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి విషయంలో ప్రభుత్వ ప్రాధాన్యతలు బాగున్నాయని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం ప్రశంసించింది. గత నెలలో వాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తదుపరి చర్చల కోసం ప్రపంచబ్యాంకు దక్షిణాసియా ప్రాంత ఉపాధ్యక్షుడు మార్టిన్ రైజర్ నేతృత్వంలో వరల్డ్ బ్యాంక్ కంట్రీ ఆపరేషన్ హెడ్ పాల్ ప్రోసీ, అర్బన్ ఇన్‌ఫ్రా, ప్రాజెక్ట్ లీడ్ నటాలియా కే, డిజిటల్ డెవలప్‌మెంట్ సీనియర్ స్పెషలిస్ట్ మహిమాపత్ రే శనివారం హైదరాబాద్ వచ్చారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వారు సమావేశమయ్యారు.



ఈ సందర్భంగా పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా, వైద్య, సాగు నీటి రంగాలను తమ ప్రభుత్వ ప్రాధాన్యాలుగా పెట్టుకున్నామని, ఆయా రంగాల్లో తాము తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి వివరించారు. తాము ప్రాధాన్యంగా తీసుకుంటున్న ప్రాజెక్టులకు ఆర్థిక సహకారంతో పాటు అత్యుత్తమ ప్రమాణాలతో తెలంగాణ ప్రాజెక్టులు నిలిచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు.

విద్యా, వైద్య రంగాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికత బాగుందని, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని మార్టిన్ రైజర్ ప్రశంసించారు. ప్రపంచ బ్యాంకు ఏ రంగాలను ప్రాధాన్య అంశాలుగా ఎంచుకుందో అవే తెలంగాణ ప్రభుత్వ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయని మార్టిన్ రైజర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకరించేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని ఆయన తెలిపారు. సమావేశంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యనారాయణ, మాణిక్ రాజ్, ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జోంగ్తూ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులు

- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటీఐ/ ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు:

మార్కెట్ అవసరాలకు అనుగుణమైన కోర్సులను ఐటీఐ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఆయా కోర్సులకు అవసరమైన సిలబస్ రూపకల్పనకు ఓ కమిటీని నియమించి, నిపుణులు, విద్యావేత్తలు సలహాలు, సూచనలు స్వీకరించాలని ఆదేశించారు.

రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక, ఉపాధి కల్పన శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ప్రతి ఐటీఐ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు ఉండేలా చూడాలని, శిక్షణ తీసుకుంటున్న వారికి సమగ్రమైన శిక్షణ అందేలా జాగ్రత్త పడాలని సూచించారు. ఐటీఐ కళాశాలల పర్యవేక్షణ, తనిఖీలు క్రమం తప్పకుండా చేపట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు.



పాలిటెక్నిక్ కళాశాలల్లోనూ కొత్త ఏటీసీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ఐటీఐ/ ఏటీసీ లేని శాసనసభ నియోజకవర్గాలను గుర్తించి నివేదిక సమర్పించాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నగరం మినహా 100 నియోజకవర్గాల్లో ఐటీఐ/ఏటీసీలు ఉండేలా కార్యాచరణ రూపొందించాలన్నారు.

వృత్తి నైపుణ్యం అందించే ఐటీఐ/ఏటీసీ, పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తెచ్చేలా విధి విధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ నెయ్యిపై ఐజీ స్థాయి అధికారితో సిట్

**మొదటి పేజీ తరువాయి..**

ఒక్కొక్కరు ఒక్కో పేరుతో పిలుచుకుంటారు. భక్తులందరికీ ఒక నమ్మకం, ఇష్టమైన కలియుగ దేవుడు వెంకటేశ్వరస్వామి. తిరుమలకు వచ్చి కలియుగ దైవం ఆశీర్వాదం తీసుకుంటే బాధలు పోతాయని భక్తుల నమ్మకం. అలాంటి పవిత్రమైన దేవాలయ ప్రతిష్టను గత పాలకులు దెబ్బతీశారు.

ఎన్టీఆర్ వైకుంఠ కాంప్లెక్స్-1 కడితే నేను కాంప్లెక్స్-2 కట్టాను. ఎన్టీఆర్ అన్నదానం పెడితే...నేను ప్రాణదానం తీసుకొచ్చాను. అన్నదానం కార్యక్రమం ద్వారా ఎంతమందికైనా భోజనం పెట్టొచ్చు. దానికి కార్పస్ ఫండ్ కూడా రూ.2 వేల కోట్లు ఉంది. ప్రాణదానంలో కూడా కార్పస్ ఫండ్ పెరుగుతోంది. 2003లో స్విమ్స్ లో ప్రారంభించాం.

బ్రహ్మోత్సవాల సమయంలో పట్టు వస్త్రాలు సమర్పించడానికి వెళ్తున్న సమయంలో 23 క్లైమోర్ మైన్స్ పెట్టారు...అప్పుడు నాకు ప్రాణభిక్ష పెట్టింది వెంకటేశ్వరస్వామి. నాకు పునర్జన్మను ఇచ్చారు. నేను ఏ పని చేసినా వెంకటేశ్వరున్ని తలచుకుని చేస్తాను. రాజశేఖర్ రెడ్డి 7 కొండలు ఎందుకు 2 కొండలు చాలు అన్నప్పుడు నాడు నేను పోరాడాను.

పవిత్రమైన పుణ్యక్షేత్రంలో గత ఐదేళ్లు అపవిత్ర కార్యక్రమాలు, రాజకీయ నాయకులకు పునరావాసం కల్పించారు. భక్తుల మనోభావాలకు విలువ ఇవ్వలేదు. ప్రసాదంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. జరిగిన తప్పులపై గత ఐదేళ్లలో ఎన్నోసార్లు భక్తులు ఆందోళన చేసినా పట్టించుకోలేదు.' అని అన్నారు.

'నేను కూడా సీఎంగా కాదు..భక్తుడిగా చెప్తున్నా...వెంకటేశ్వరస్వామి ప్రసాదానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. 300 ఏళ్లుగా ఈ లడ్డు తయారు చేసే విధానం, అందులో వాడే పోషకాలు ఎంతో క్వాలిటీగా ఉంటాయి. నాణ్యత లేని సరుకులు ఎక్కడా వినియోగించరు. దేవుడికి సరుకులు సరఫరా చేసే వాళ్లు సైతం ఇచ్చేవాటిని పవిత్రంగా భావించి ఇస్తారు. ఇంట్లోకి లడ్డు తెచ్చి పెడితే ఇళ్లంతా సువాసన ఉంటుంది. వడ, పొంగలి ప్రసాదాలు దేనికదే ప్రత్యేకత ఉంటుంది.

శ్రీవారి లడ్డూకు చాలా డిమాండ్ ఉంటుంది. 40 గ్రాముల ఆవునెయ్యి, 40 గ్రాముల శనగపిండి, ఇతర దినుసులు 70 గ్రాములు వాడి లడ్డును తయారుచేస్తారు. 2009లో పేటెంట్ రైట్ దక్కింది. అలాంటి ప్రత్యేక ఉన్న లడ్డూను గత పాలకులు అధికారంలోకి రాగానే ఇష్టానుసారంగా చేశారు. ట్రస్ట్ బోర్డు నియామకాల్లో గ్యాంబ్లింగ్ చేశారు. చట్టాన్ని మార్చి 50 మంది నామినేటెడ్ పోస్టులు అని తీసుకొచ్చారు. ఎక్స్ అఫిషియో అనే విధానాన్ని తెచ్చి పెట్టారు.

టీటీడీ టికెట్లు ఇష్టానుసారంగా అమ్ముకున్నారు. నమ్మకం లేని వాళ్లను బోర్డు ఛైర్మన్లుగా పెట్టి అన్యమతస్తులకు ప్రాధాన్యం ఇచ్చారు. రాజకీయ ప్రయోజనాలకు టీటీడీని ఉపయోగించారు.' అని చంద్రబాబు మండిపడ్డారు.

'టెండర్లన్నీ రద్దు చేసి రివర్స్ టెండర్లని పెట్టి నిబంధనలు మార్చారు. నెయ్యి సరఫరా చేయాలంటే మూడేళ్ల పాటు డైరీకి అనుభవం ఉండాలి. దాన్ని యేడాదికి తగ్గించారు. నాలుగు లక్షల లీటర్లు ఉత్పత్తి చేసే డైరీకి అప్పగించాల్సి ఉన్న నిబంధనను మార్చి ఎవరైనా సరఫరా చేయొచ్చు అనే విధంగా మార్చారు. రూ.250 కోట్లు యేడాదికి కనీసం టర్నోవర్ ఉండాలి..దాన్ని రూ.150 కోట్లకు తగ్గించారు. ఈ విధంగా ఇష్టానుసారంగా నిబంధనలు తగ్గించారు.

ఏఆర్ డెయిరీ అని తమిళనాడు నుండి తీసుకొచ్చారు. 10 లక్షల కేజీల ఆవు నెయ్యికి 12.03.2024న ఈ టెండర్ పిలిచారు. 08.05.2024న టెండర్ ఫైనల్ అయింది. కిలో రూ.319.90 ఫైనల్ చేశారు. రూ.319లకు కనీసం డాల్డా రావడం లేదు. అలాంటిది ఆవు నెయ్యి కొనుగోలు టెండర్ ఫిక్స్ చేశారు. జూన్ 12 నుండి సప్లై మొదలు పెట్టారు. 06.7.2024న రెండు ట్యాంకులు, 15.7.2024న మరో రెండు ట్యాంకుల నెయ్యి సరిగా లేదని గుర్తించారు.

ప్రక్షాళన మొదలు పెట్టి, అపవిత్ర కార్యక్రమాలన్నీ పక్షాళన చేసి పుణ్యక్షేత్రానికి పూర్వవైభవం తీసుకురావడానికి నాకు భగవంతుడు ఆదేశాలు ఇచ్చారని ఈఓ శ్యామలారావుకు చెప్పాను. తర్వాత నుండి రోజురోజుకు మార్పులు చోటు చేసుకున్నాయి. సప్లై చేసేవాళ్లు సరిగా చేయకపోతే వార్నింగ్ ఇచ్చారు అయినా వినలేదు. నాలుగు ట్యాంకర్ల నెయ్యిని ఎన్డీడీబీ ల్యాబ్ కు 16.7.2024న పంపిస్తే 23.07.2024న రిపోర్టులు వచ్చాయి.

ఆ రిపోర్టులు వస్తే వాటిని ఆధారంగా తీసుకుని చర్యలు ప్రారంభించారు. నాణ్యత లేదు అనేది ప్రసాదం తిన్న ప్రతిఒక్కరూ చెప్పారు. రిజల్ట్ నెంబర్ 1లో ఎస్.వాల్యూ 86.62 ఉంది..కానీ ఉండాల్సింది 98.05 నుండి 101.95 ఉండాలి. దీనికి కారణం ఆలివ్, సోయాబీన్, సన్ ఫ్లవర్, ఫిష్ ఆయిల్ ఉండటం వల్ల.

నెంబర్ 3లో 22.43 ఎస్ వాల్యూ ఉంది... 95.90 నుండి 104.10 ఉండాలి... ఇది రావడానికి కారణం పామాయిల్, బీఫ్ కొవ్వు ఉండడం. నెంబర్ 4 లో ఎస్ వాల్యూ 117.42 ఉండాలి...కానీ 97.96 నుండి 102.04 ఉంది. దీనికి కారణం..పంది కొవ్వు ఉండటం. ఇవన్నీ చూశాక ఈవో నోటీసు ఇచ్చి నెయ్యి సప్లై చేసే డైరీని బ్లాక్ లిస్టులో పెట్టారు.' అని సీఎం వివరించారు.

### అపచారం చేసిన మీకు మంచి వాళ్లు అని సర్టిఫికేట్ ఇవ్వాలా?

'నేను ప్రక్షాళన చేయాలని చెప్పాను. దీంతో ఇవన్నీ బయటకు వచ్చాయి. ఇవి చూశాక ప్రజలు, భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. రిపోర్టులు బయటకు రాకుండా చూశారు. చేసిన తప్పునకు క్షమాపణ చెప్పకుండా మళ్లీ ఎదురుదాడి ప్రారంభించారు. చరిత్రలో ఎప్పుడూ క్షమించరాని నేరం ఇది. భక్తుల మనోభావాల పట్ల గౌరవం ఉంటే ఎదురుదాడి చేస్తారా? మీరు ఎదురు దాడి చేస్తే మంచి వాళ్లు అని సర్టిఫికేట్ ఇవ్వాలా?

వెంకటేశ్వరస్వామికి అపచారం చేసి, రిపోర్టు తారుమారు చేస్తే సహకరించాలా? నిన్నటి నుండి ఒక్కొక్కరి స్టేట్ మెంట్ చూస్తే గుండె రగిలిపోతుంది. మీకు నమ్మకం లేకపోతే దూరంగా ఉండండి. సీఎంగా ఉన్నంత వరకు మత సామరస్యం కాపాడటం నా బాధ్యత.

నేను నచ్చిన దేవుడికి పూజ చేసుకోవడం నా కర్తవ్యం. వేరే మతాలను ద్వేషించడం నేను ఎప్పుడూ చేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో చర్చిలపై దాడులు జరిగితే మెదక్, తాడేపల్లి గూడెం వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకున్నాను.' అని గుర్తు చేశారు.

### చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం పడకుండా వెకిలి మాటలా?

'గత పాలకుల హయాంలో జరిగిన అపచారాలకు ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త యజ్ఞం ప్రారంభించారు. అన్యాయం జరిగింది అంటే మళ్లీ వెకిలి చేస్తున్నారు. వాళ్ల ప్రవర్తన చూస్తే మనిషి పుట్టుకు పుట్టారా అని అనిపిస్తోంది. రాజకీయ ముసుగులో ప్రజల్ని మోసం చేయాలని చూస్తున్నారు. ఇన్ని తప్పులు చేసి మళ్లీ సిగ్గులేకుండా ప్రధానికి లేఖ రాశారు.

హిందువులంతా కుతకుతలాడుతుంటే అసత్యాలతో లేఖ రాసి ఎదురు దాడి చేస్తున్నారు. కేంద్రమంత్రి రికమెండేషన్, ఇతర రాష్ట్రాలతో ముఖ్యమంత్రుల రికమెండేషన్ తో టీటీడీ బోర్డు మెంబర్లు నియమించామని రాశారు. బోర్డు మెంబర్లు ఏం చేయగలుగుతారు?

### మీ హయాంలో టీటీడీ ఈఓ ఎవరు..ఎక్కడి నుండి వచ్చారు?

ఇంట్లో ఎవరైనా చనిపోతో యేడాది దాకా తిరుమల వెళ్లరు...వెళ్తే అపచారం. ధర్మారెడ్డి కొడుకు చనిపోయిన 12వ రోజే వచ్చారు. సోనియా గాంధీ, అబ్దుల్ కలాం తిరుపతి వచ్చినప్పుడు నమ్మకంతో వచ్చామని చెప్పారు...ఆయనకంటే జగన్ గొప్పోడా? ఎందుకు డిక్లరేషన్ ఇవ్వలేదు.? టీటీడీ బోర్డు మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి భార్య బైబిల్ పట్టుకుని మాట్లాడతారు. భూమన కరుణాకర్ రెడ్డి కూతురు పెళ్లి క్రిస్టియన్ సంప్రదాయంలో చేశారు.మళ్లీ ఎదురుదాడి చేస్తారు.

నేను కూడా జెరూసలెం వెళ్లాను...అక్కడి సాంప్రదాయాలు పాటించాను. కేరళ గురువాయర్‌కు చొక్కా లేకుండా వెళ్లాలి. అది సాంప్రదాయం. ఒక్కో గుడికి ఒక్కో సాంప్రదాయం ఉంటుంది. ఒక్క టీటీడీ ఛైర్మన్ 3 లక్షల 75 వేల దర్శన లెటర్లు ఇచ్చారు. ఇవన్నీ చూసి షాక్ అయ్యా. విధ్వంసానికి నాంది పలికి మళ్లీ మాది చిన్న పాత్రే పాటించామని చెప్తున్నారు.

అడల్ట్రేషన్ టెస్టింగ్ చేయాలంటే ఎన్ఏబీఎల్ అక్రిడేషన్ ఉన్న ల్యాబ్ కు వెళ్లాలి. కానీ గత ఐదేళ్లు అలాంటి టెస్టులు లేవు. టెండర్ కండీషన్ ప్రకారం కల్తీ ఉందా లేదా అనేది పరీక్ష చేయాలి..ఆ పరీక్షలకు అవసరమైన ల్యాంబ్ కు కనీసం రూ.70 లక్షలు ఖర్చు చేయలేకపోయారు. ఇంత అపచారం చేసి కూడా పశ్చాత్తాప పడటం లేదు.' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### దాణా, గడ్డి సరిగా లేకపోవడంతో నెయ్యి కల్తీ అయ్యిందనడం సిగ్గుచేటు

'కల్తీ ఎందుకు అయ్యింది అంటే ఆవులు సరైన దాణా తినలేదు, గడ్డి సరిగా తినలేదు, అనారోగ్యంతో ఉన్నాయి కాబట్టి అలా రిపోర్టులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రధానికి రాసిన లేఖ లో పేర్కొన్నారు. వీళ్లు మాట్లాడిన అబద్ధాలకు సంఘ బహిష్కరణ చేయాలి. 15 వేల కేజీల నెయ్యి తయారీకి 3.75 లక్షల లీటర్ల పాలు అవసరం అవుతాయి. 37 వేల ఆవులకు మంచి గడ్డి, దాణా ఇవ్వలేదు, దాని వల్ల నాణ్యత దెబ్బతింది అని చెప్తున్నాడు.

కరుడు గట్టిన నేరస్తులకే ఇలాంటి ఆలోచనలు వస్తాయి. క్షమాపణ చెప్పకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. అన్ని ఆవులకు అనారోగ్యం, దాణా సమస్య ఉందా.? రామతీర్థంలో రాముడి తల నరికారు...అక్కడ పోరాటానికి వెళ్తే నాపై దాడి, కేసులు పెట్టారు. జగన్ లాంటి వ్యక్తితో రాజకీయం చేయడం జాతికే అవమానం." అని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

తిరుమల లడ్డూ వ్యవహారంపై, భక్తుల మనోభావాల పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న కీలక నిర్ణయాలు

'1. తిరుమల ఆలయంలో రేపు సోమవారం శాంతి హోమం చేపడతాం. గత నెలలో చేసిన పవిత్ర ఉత్సవాలతో దోషాలు తొలగిపోయినా...ఇప్పుడు శ్రవణం వల్ల, వెలుగు చూసిన అంశాల వల్ల ఇతర దోషాలు తొలగిపోయేందుకు శాంతి హోమం నిర్వహిస్తున్నాం.

2. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం పై దర్యాప్తుకు సిట్ వేస్తాం. ఐజీ స్థాయి పర్యవేక్షణ లో సిట్ ద్వారా ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నాం. నిర్దిష్ట సమయంలో వీళ్లు దర్యాప్తు పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తారు.

3. ఏ ప్రార్థనా మందిరంలో ఆ మతం వాళ్లే మేనేజ్మెంట్ ఉండేలా చర్యలు తీసుకుంటాం. దీని కోసం అవసరం అయితే కొత్త చట్టం తీసుకువస్తాం. దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో సాంప్రదాయాలకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. ప్రతి మతం వారి ఆచారాలకు విలువనిస్తాం.

4. అన్ని దేవాలయాల్లో ఆగమ శాస్త్రాల ప్రకారం ప్రోక్షణ, శుద్ధి కార్యక్రమం చేపడతాం. ఆలయ సేవలు, నాణ్యతపై ప్రత్యేక దృష్టిపెడతాం.

5. దేవాలయాల నిర్వహణపై అన్ని స్టడీ చేసి, సంబంధిత వర్గాలతో చర్చించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ రూపొందించి వాటిని పాటించే విధానం తెస్తాం. దీని కోసం ఒక కమిటీ ఏర్పాటు చేస్తాం. మహిళలను గౌరవించేలా ప్రత్యేకమైన క్యూలు ఏర్పాటు చేసే అంశంపైనా నిర్ణయాలు తీసుకుంటాం" అని సీఎం చంద్రబాబు అన్నారు.



## తిరుమల బ్రహ్మోత్సవాలకి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి,మహానాడు:

పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో అక్టోబర్ 4వ తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టీటీడీ ఆహ్వానించింది.

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వచ్చిన దేవస్థానం ఈవో జె.శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ముఖ్యమంత్రికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించి... బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా కోరారు.

ఈ సందర్భంగా అర్చకులు, వేదపండితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీర్వచనం ఇచ్చి, తీర్థ ప్రసాదాలు అందించారు.

ఆలయ అధికారులకు, పండితులకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# 'దామచర్ల'వి విలువలతో కూడిన రాజకీయాలు

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

టంగుటూరు, మహానాడు: విలువలతో కూడిన రాజకీయాలు దివంగత దామచర్ల ఆంజనేయులు నడిపారని, ఆయన మాబోటి వారికి ఆదర్శమని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తూర్పు నాయుడుపాలెం గ్రామంలో ఆదివారం ఏర్పాటుచేసిన దామచర్ల ఆంజనేయులు సంస్మరణ సభ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. తూర్పునాయుడుపాలెం సర్పంచిగా 1962లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన దామచర్ల... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సమయంలో చేరి 1983లో పీడీసీసీ బ్యాంకు అధ్యక్షునిగా పనిచేశారని చెప్పారు. 1990లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన తీరును ఇప్పటికీ నాలాంటి యువ రాజకీయ నేతలకు పాఠాలుగా చెబుతారని వివరించారు.

1994, 1999 ఎన్నికల్లో కొండపి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో దేవాదాయ శాఖ, మార్కెటింగ్, గిడ్డంగుల శాఖ మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించడంలో ఎమ్మెల్యే దామచర్ల జానార్ధనరావు, యువ నాయకుడు దామచర్ల సత్య ముందున్నారని ఆమె కొనియాడారు...ప్రకాశం జిల్లా రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకుని, వివాదాలకు వర్గాలకు



దూరంగా ఉంటూ, వివాదరహితుడుగా ప్రజలకు సేవ చేయడమే ఆయన లక్ష్యంగా పనిచేశారని చెబుతుంటారు. ఆయన చరిత్ర ఈనాటి రాజకీయ నాయకులకు ఒక పాఠంగా తీసుకోవాలి. మా తాతయ్య గొట్టిపాటి హనుమంతరావు, దామచర్ల ఆంజనేయులు ఆనాడు సహచర మంత్రిగా పనిచేశారన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసన సభ్యుడు దామచర్ల జనార్దన్ రావు, యువ నాయకుడు దామచర్ల సత్య, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అధ్యక్షుడు నూకసాని బాలాజీ, నరసరావుపేట పార్లమెంటు సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు, పర్చూరు శాసన సభ్యుడు ఏలూరు సాంబశివరావు, కందుకూరు శాసన సభ్యుడు ఇంటూరి నాగేశ్వరావు, నగర మేయర్ గంగాధ సుజాత, మాజీ శాసన సభ్యుడు పోతుల రామారావు, హర్షిని విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవి కుమార్, మాజీ శాసన సభ్యుడు నారపుశెట్టి పాపారావు, మాజీ శాసన సభ్యుడు దివి శివరాం, కందుల గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144